సంపుటి : 18
సంచిక : 156
Vol : 18
Issue : 157

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, మంగళవారం 18 ఆగస్టు 2026
Warangal, Tuesday 18 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859



www.epaper.
peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts




RNI NO: TEL/TEL/2009/28544

సంపుటి : 18
సంచిక : 156
Vol : 18
Issue : 157

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, మంగళవారం 18 ఆగస్టు 2026
Warangal, Tuesday 18 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
• హనుమకొండ • కరీంనగర్
• భూపాలపల్లి • పెద్దపల్లి/రామగుండం
• జనగామ • మహబూబాబాద్
• హైదరాబాద్ • నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.
peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



7లో

### తప్పు చేసింది ఎన్‌టీఏ అయితే..

# శిక్ష విద్యార్థులకా..?

ఎన్‌టీఏ తీరుపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆగ్రహం



# కోట్లు తిన్నారు..

## కాంగ్రెస్‌లో చిన్నారెడ్డి రేపిన చిచ్చు

**హైదరాబాద్, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ ప్రతినిధి) :**

తెలంగాణ కాంగ్రెస్ మార్క్ "సహజ సిద్ధమైన అంతర్గత ప్రజాస్వామ్యం" మరోసారి మైకు ముందే కాదు.. ప్రజా క్షేత్రంలోనూ బద్దలైంది. "నా ఓపిక నశిస్తోంది జాగ్రత్త.. ఇక నేను కూడా సీనియర్ నేత జీవన్‌రెడ్డి బాటలోనే తిరుగు బాట పడతా" అంటూ మాజీ మంత్రి, సీనియర్ నేత జి. చిన్నారెడ్డి విసిరిన సవాల్ ఇప్పుడు హస్తం పార్టీలో కాక రేపుతోంది. సోనియా గాంధీ స్వయంగా "పాపం చిన్నారెడ్డికి వనపర్తి టికెట్ ఇవ్వండి.. ఎన్నికల ఖర్చులకు డబ్బులు లేకపోతే పార్టీ ఫండ్స్ నుంచే చూసుకోండి" అని రేవంత్ రెడ్డికి కబురు పంపారట. కానీ మన ఎన్నికల కమిటీ బాబులు ఊరుకుంటారా? సోనియా మాట కంటే 'నోట్ల మూట'కే ప్రాధాన్యమిచ్చి.. మేఘారెడ్డికి టికెట్ ఇచ్చేశారని చిన్నారెడ్డి ఆవేదనతో పాటు ఆరోపణల అస్త్రాన్ని ప్రయోగించారు. అధిష్ఠానం మాటకే విలువ లేకపోతే.. (మిగతా 7వ పేజీలో...)

# ట్రాఫికర్

## చాటు మాటుగా ఫొటోలు తీస్తూ జరిమానాలు విధిస్తున్న సిబ్బంది

- నిద్రావస్థలో ట్రాఫిక్ సిబ్బంది
- మొబైల్‌లో మునుగుతున్న వైనం
- ట్రాఫిక్ స్తంభించినా పట్టించుకోకుండా ప్రవర్తిస్తున్న సిబ్బంది
- బట్టలబజార్, చౌరస్తా,పోచమ్మ మైదాన్,ఎంజీఎం సెంటర్లో ట్రాఫిక్ రద్దీ
- సెంటర్లో ఫ్రీ లెఫ్ట్ పాటించని వాహనదారులు
- బంగారు దుకాణాలు,బట్టల బజార్,పోస్ట్ ఆఫీస్ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం
- చోద్యం చూస్తూ ముచ్చట్లలో మునుగుతున్న ట్రాఫిక్ సిబ్బంది
- జూమ్ కెమెరాలు ఉన్నప్పటికీ ఫోటోలతో జరిమానాలు
- కేవలం ఫోటోలు తీయటానికి పరిమితమవుతున్న కొందరు
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వాహనదారుల వేడుకోలు



వివరాలు : 7వ పేజీలో...



# కావేరీ జలాల వివాదం..

## సుప్రీంకోర్టులో తమిళనాడు సర్కారుకు ఊరట..!

**న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** కావేరి నదీజలాల విషయంలో సుప్రీంకోర్టులో సీఎం విజయ్ ప్రభుత్వానికి ఊరట లభించింది. తమిళనాడుకు నీటి విడుదల విషయంలో కావేరి నదీ జలాల నిర్వహణ అథారిటీ ఆదేశాలు అమలయ్యేలా చూడాలని కర్ణాటక ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఆగస్టు 24కు వాయిదా వేసింది. అప్పుడే నీటి విడుదలపై స్టేటస్‌ను వెల్లడించాలని సర్వోన్నత న్యాయస్థానం (మిగతా 7వ పేజీలో...)

# డాక్టర్ బండి కుమార్‌కు వందేభారత్ అవార్డు ప్రదానం!

సంచలనాత్మక కథనాలకు కేరాఫ్‌గా నిలుస్తున్న ఖమ్మం పీపుల్స్ డైరీ ప్రతినిధి

- సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్‌కు అరుదైన గౌరవం
- నాడు డాక్టరేట్, నంది అవార్డు..
- నేడు వందే భారత్ అవార్డు..
- వెల్లువెత్తుతున్న అభినందనలు..



వివరాలు : 7వ పేజీలో...

"రాజకీయాల్లో అన్నాచెల్లెళ్ల అనుబంధంపై ఇప్పుడు ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎటువంటి ఆధిపత్య పోరు లేకుండా ఎంతో సఖ్యతతో కలిసి పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. కానీ, రెండు తెలుగు రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి మాత్రం పరిస్థితి పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. తెలంగాణలో కేటీఆర్-కవిత, ఏపీలో జగన్-షర్మిల మధ్య నెలకొన్న రాజకీయ పోరు, విభేదాలు చూస్తుంటే.. అన్నాచెల్లెళ్ల బంధాన్ని నిలబెట్టుకోవడంలో 'నిజంగానే తెలుగు నీళ్లలోనే ఏమైనా తేడా ఉందా?' అన్న చర్చకు తెరలేచింది."

## ఢిల్లీలో ఆదర్శం..

### నిజంగానే తెలుగు నీళ్లలో ఏమైన తేడా ఉందా ?

# ఇక్కడ ఆగ్రహం



## అన్నాచెల్లెళ్ల రాజకీయ అనుబంధంపై ఆసక్తికర చర్చ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పొలిటికల్ ప్రతినిధి) :** తెలుగు నీళ్ళలో తేడా ఏమైనా ఉందా అన్నదే ఇపుడు ఒక గమ్మత్తు అయిన చర్చ. దేని గురించి అంటే బంధాలు అనుబంధాల గురించే మరి. ముఖ్యంగా అన్నా చెల్లెళ్ళ బంధాలు తెలుగు నాట రాజకీయ బాటన పడి నలిగిపోతున్నాయి అన్నది ఉంది. అన్న చెల్లెళ్ళ మధ్య అగాధం ఏర్పడుతోంది. రాజకీయమే విడదీస్తోంది అన్నది కూడా ఉంది. ఈ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు ప్రాంతీయ పార్టీలలో ఒకే రకమైన సన్నివేశం కనిపిస్తోంది. అందుకే ఉత్సాహం ఆపుకోలేని ఒక ప్రముఖ తెలుగు టీవీ చానల్ యాంకర్ తాను చేసిన ఇంటర్వ్యూలో కల్వకుంట్ల కవితను అడిగేశారు. దేశంలో అన్నా చెల్లెళ్ళ రాజకీయాలు బాగానే ఉన్నాయి కదా ఇక్కడేంటని. దానికి తెలుగు నీళ్ళలోనే తేడా ఉందేమో అని ఆమె సరదాగా వ్యాఖ్యానించారు తీరు చూస్తే అదే నిజం అనిపిస్తోంది అని అంటున్నారు.

### ఆదర్శంగా వారిద్దరూ :

ఇక జాతీయ స్థాయిలో చూస్తే కాంగ్రెస్ వంటి అతి పెద్ద పార్టీలో శతాబ్దాల చరిత్ర ఉన్న సంస్థలో ఎంచక్కా రాహుల్ గాంధీ ప్రియాంకా గాంధీ ఎలాంటి పొరపొచ్చాలు (మిగతా 7వ పేజీలో...)

# ఎన్నికల హామీల మేరకు తులం బంగారం ఇవ్వాలి

- కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ పథకాలను అమలు చేయాలి..
- హామీలు అమలు చేయకుండా మాటలతో తప్పించుకోలేరు..
- రిపోర్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు..
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి,



**భూపాలపల్లి ఆగస్ట్ 17 పీపుల్స్ డైరీ..** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయడాన్ని నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ మహిళా విభాగంలో చేపట్టిన భారీ ధర్నా,రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,రిపోర్టర్ పై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలు ధరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పదేళ్లపాటు అమలు చేసిందన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం కోర్టుల్లో సరైన వాదనలు వినిపించకపోవడంతో పథకంపై ఆంక్షలు వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.పథకాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సాయం,రైతు బీమా వంటి హామీలను కూడా అమలు చేయాలన్నారు. రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే సమయం కేటాయించకుండా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటాన్ని గుర్తించాలని అన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులకు సాగునీరు, ఎరువులు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాటలతో, ఎదురుదాడులతో ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకోలేదని గండ్ర హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవాలకు దగ్గరగా పాలన సాగిస్తూ ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు.

# మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



**భూపాలపల్లి ఆగస్ట్ 17 పీపుల్స్ డైరీ..**చిట్యాల మండలం ఆర్బీ న్యూస్ మీడియా ప్రతినిధి రవితేజ ఇంటికి వెళ్లి దాడి చేయడం,కులం పేరుతో దూషించడం,అడ్డుకున్న ఆయన భార్యపై కూడా దాడి చేయడం,ఇంట్లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, తీవ్రంగా ఖండించారు. అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిట్యాల మండలం ఆర్బీ న్యూస్ సీనియర్ రిపోర్టర్ రవితేజను హాస్పిటల్ కి వెళ్ళి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆగస్టు 15న మన దేశం స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను స్మరించుకున్నాం. అలాంటి సమయంలో అధికార పార్టీకి చెందిన నాయకులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమైన చర్య.తన విధి నిర్వహణలో భాగంగా ప్రజల సమస్యలను, భూవివాదానికి సంబంధించిన అంశాలను మీడియా దృష్టికి తీసుకెళ్లినందుకే రవితేజను లక్ష్యంగా చేసుకుని అర్ధరాత్రి సమయంలో ఇంటికి వెళ్లి తలుపులు తట్టి లేపి దాడి చేయడం, ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా మేము భావిస్తు న్నాం.ఇది కేవలం రవితేజపై జరిగిన దాడిగా కాకుండా మొత్తం మీడియా స్వేచ్ఛపై జరిగిన దాడి.నేడు ఒక జర్నలిస్టుపై జరిగింది,రేపు మరో జర్నలిస్టుపై జరగవచ్చు. ఇలాంటి ఘటనలకు ఇప్పుడే అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.రవితేజ పై దాడి చేయడమే కాకుండా,ఆయన కులం పేరుతో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి దాడికి పాల్పడినందుకు అదే విదంగా ఎస్సీ అట్రాసిటీ చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. దాడికి పాల్పడిన వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఆ ప్రాంతంలో అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపణలపై కూడా పోలీసు అధికారులు సమగ్రంగా విచారణ జరపాలి. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో అది ఎంతమాత్రం సహించరాని విషయం.జిల్లా ఎస్పీ ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించకుండా చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలి. బాధిత కుటుంబానికి భద్రత కల్పించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.మీడియా ప్రతినిధులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించుకునే వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ, పోలీసు యంత్రాంగాల బాధ్యత. జర్నలిస్టులపై దాడులు చేసి వారి గొంతును నొక్కాలని ప్రయత్నిస్తే భారత రాష్ట్ర సమితి చూస్తూ ఊరుకోదు.రవితేజపై జరిగిన దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, దోషులను వెంటనే గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# పూర్ణ హుతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు

- వర్షం కోసం వరుణయగం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూర్ణ హుతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు



**రేగొండ ఆగస్టు 17 పీపుల్స్ డైరీ.** రేగొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోసోమవారం నిర్వహించిన వరుణ యాగంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర పద్మ - సత్యనారాయణ రావు, దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగంలో ఎమ్మెల్యే పాల్గొని రాష్ట్ర ప్రజల శ్రేయ-స్సు, సమృద్ధిగా వర్షాలు కురవడం, రైతులు సాగు చేసిన పంటలు పుష్కలంగా పండడం, చెరువులు, కుంటలు, జలాశయాలు నిండుకుండలుగా కళకళలాడాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు, మాట్లాడుతూ, వ్యవసాయాధారిత రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి రైతుల సంక్షేమంపై ఆధారపడి ఉందన్నారు. రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలకు అనుకూల వాతావరణ పరిస్థితులు ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ఎటువంటి కరువు పరిస్థితులు తలెత్తకు ండా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ వరుణ యాగంలో పాల్గొన్నట్లు తెలిపారు.ప్రకృతి అనుగ్రహంతో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, రైతుల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం సుభిక్షంగా ఉండాలని, పంటలకు సమృద్ధిగా నీరు అందాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు ,ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామ-స్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫోటో ముద్రించాలి

**బీజేపీ జిల్లా కార్యదర్శి పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్**



**భీమదేవరపల్లి ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ ) :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేస్తున్న రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను తప్పనిసరిగా ముద్రించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేద, నిరుపేద కుటుంబాలకు ఉచిత బియ్యం, ఆహార భద్రతతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణలోనూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు.రేషన్ కార్డు ఏ ఒక్క పార్టీకి సంబంధించిన రాజకీయ పత్రం కాదని, పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ముఖ్యమైన ప్రభుత్వ గుర్తింపు పత్రమని అన్నారు. రేషన్ కార్డును రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చడం సరికాదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ముద్రించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. "రేవంత్ రెడ్డి మొహం తెలంగాణ రాజముద్ర కాదు.. రేషన్ కార్డుపై వ్యక్తిగత రాజకీయ ప్రచారం కోసం ఫోటో పెట్టడం సరికాదు" అని అన్నారు.కరోనా విపత్తు సమయంలోనూ, అనంతరం కూడా పేద ప్రజలకు ఉచిత రేషన్ అందించడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.అందువల్ల కొత్తగా జారీ చేసే రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను ముద్రించాలని పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు.

# కల్యాణలక్ష్మి, పథకంపై బీఆర్ఎస్ గళం-పేదింటి ఆడబిడ్డలకు అండగా పథకాన్ని కొనసాగించాలి

- బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు -మండల సురేందర్



**భీమదేవరపల్లి, ఆగస్టు 17,(పీపుల్స్ డైరీ ):** కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మండల సురేందర్ డిమాండ్ చేశారు.పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలపై కోతలు విధిస్తోందని ఆయన విమర్శించారు.ఎన్నికల సమయంలో కల్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న సురేందర్.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

# హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ లో దారుణం



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 16 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ లో దారుణ ఘటన చోటుచేసుకుంది. కాలనీలో నివాసం ఉంటున్న ఇంట్లో భర్త కోటి వెంకటేశ్వర్లు (62) ను భార్య రాజమణి రోకలి బండతో కొట్టి చంపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య రాజమణి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా ఉద్యోగం చేస్తుండగా, భర్త వెంకటేశ్వర్లు ఆసిఫాబాద్ జిల్లాలో కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తున్నారు. ఈ నెలాఖరులో వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ కానుండగా, భార్య, భర్తల మధ్య ఆస్తి పంపకాల విషయంలో ఆదివారం సాయంత్రం గొడవ జరిగింది. గొడవలో వాగ్వాదం పెరిగి భర్త వెంకటేశ్వర్లు తలపై భార్య రాజమణి రోకలి బండతో దాడి చేయగా వెంకటేశ్వర్లు తలకు తీవ్ర గాయాలయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో వెంకటేశ్వర్లును కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని వెల్లడించారు. మృతుడు వెంకటేశ్వర్లు తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.

# రేగొండ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**రేగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా సుంకరి శ్రీధర్.**



**రేగొండ ఆగస్టు 17..** రేగొండ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం మండలంలోని కోటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆవరణలో పలువురు జర్నలిస్ట్ లు కలిసి నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికలో పలువురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు నామాల రమేష్,(భారత శక్తి) అధ్యక్షుడిగా సుంకరి శ్రీధర్,(ఆంధ్ర జ్యోతి) ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్ (సాక్షి)కోశాధికారి బత్తుల ఆనంద్,(జ6 వెలుగు) ఉపాధ్యక్షుడిగా గన్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి,(తెలుగు గళం) ఉపాధ్యక్షులు పల్నాటి రాజు ( పీపుల్స్ డైరీ) సహాయ కార్యదర్శి గంగిరేణి రమేష్,( ఆంధ్రప్రభ)కార్యవర్గ సభ్యులు మోటం రాజు (స్పాట్ వాయిస్)గుర్రం స్వరాజ్ (సూర్య) బోయినీ రాజు (జనం సాక్షి) లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటు తో పాటు అభివృద్ధి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సమిష్టిగా పని చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు..

# ఘనంగా ముల్కనూర్ మహిళా డైరీ రజతోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ ) :** ముల్కనూర్ మహిళా డైరీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్లుగా కొనసాగుతున్న డైరీ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, మేనేజర్ భాస్కర్ రెడ్డి, డైరీ సిబ్బంది, మహిళా సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు. సంస్థ 25 ఏళ్ల ప్రస్థానంలో అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పాడి రైతులకు మెరుగైన సేవలు అందించడం, పాల సేకరణను మరింత విస్తరించడం, డైరీని మరింత అభివృద్ధి చేయడం వంటి అంశాలపై భవిష్యత్‌లో దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ,మేనేజర్ భాస్కర్ రెడ్డి, డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటరిగా అనారోగ్యంతో పోరాటం.. ఆదుకునే వారు ఎవరు?


**కుటుంబ సభ్యుల కోసం ఎదురుచూపులు..మానవత్వంతో సేవ చేస్తున్న స్థానికులు**



**భీమదేవరపల్లి, ఆగస్టు 17, (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మసీదు గల్లీలో అనారోగ్యంతో ఒంటరిగా ఉంటున్న చిదురాల ప్రమీల పరిస్థితి గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. కుటుంబ సభ్యుల నుంచి తగిన సహకారం లేకపోవడంతో ఆమెకు అవసరమైన సేవలను స్థానికంగా చాకలి కుటుంబానికి చెందిన వారు అందిస్తున్నట్లు సమాచారం. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు ప్రస్తుతం వైద్యం, ఆహారం, నిత్య సంరక్షణ వంటి విషయాల్లో సహాయం అవసరమని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా కుటుంబ సభ్యులు స్పందించి ఆమెను తమ వద్దకు తీసుకెళ్లి అవసరమైన సంరక్షణ అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పింఛన్ల కోసం మధ్యవర్తులకు డబ్బులిచ్చి మోసపోవద్దు

**వార్డు మెంబర్ నడిగోటి నరేష్**



**భీమదేవరపల్లి, ఆగస్టు 17, (పీపుల్స్ డైరీ ) :** ప్రభుత్వ పింఛన్ ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వవద్దని భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ 8వ వార్డు మెంబర్ నడిగోటి నరేష్ గ్రామ ప్రజలకు సూచించారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు తదితర పింఛన్లకు అర్హులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులు గుర్తిస్తారని తెలిపారు. పింఛన్ మంజూరు చేయిస్తామని, జాబితాలో పేరు చేర్పిస్తామని చెప్పే మధ్యవర్తుల మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని హెచ్చరించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నరేష్ కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు...

**తహసిల్దార్ ( ఎమ్మార్వో) కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ..**



**జమ్మికుంట అగస్ట్ 17పీపుల్స్ డైరీ :** మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వంలో, బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే. తారక రామారావు (కేటీఆర్) ఆధ్వర్యంలో, హుజూరాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు తహసిల్దార్ ( ఎమ్మార్వో ) కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకాల అమలును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చేయూత,వృద్ధాప్య,వికలాంగుల పెన్షన్స్ కూడా పెంచి ఇస్తామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సీఎం మీరు ఇచ్చిన మాటలు హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్స్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# లింగాపూర్‌లో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి బోనాలు



**మేడ్చల్ ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలోని లింగాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లిని కొలుస్తూ మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు ఈ సందర్భంగా నాతి వేణుగోపాల్ గౌడ్ పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతులకు అనుకూల పరిస్థితులు ఏర్పడి పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు.గ్రామ ప్రజల ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు బోనాల పండుగలు ప్రతీకగా నిలుస్తున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో భక్తుల సందడి నెలకొంది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లి ఆశీస్సులు పొందారు.

# తాడికల్‌లో కల్లు గీతకు ముహూర్తం



**శంకరపట్నం ఆగస్టు: 17 పీపుల్స్ డైరీ:** మండలంలోని తాడికల్ గ్రామంలో గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున ఈత చెట్లకు కల్లు గీయడానికి ముహూర్తం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా ఈత చెట్ల మట్టాలను కోసి ప్రారంభించారు. దీంతో గీత కార్మికుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మొలుగూరి తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షుడు జనగాం రమేష్‌గౌడ్‌తో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, ఈత చెట్లపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు కల్లు గీత ప్రధాన జీవనాధారమని తెలిపారు. ప్రతి సంవత్సరం కల్లు గీత ప్రారంభం సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో ముహూర్తం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈత చెట్లను సంరక్షిస్తూ, కల్లు గీత ద్వారా కార్మికులు ఉపాధి పొందేలా సంఘం సహకరిస్తుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఉత్సాహంగా పాల్గొని, గీత కార్మికుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- **మంత్రి పొన్నం ఇంటి ముట్టడి**
- **అంగిడి కుమార్ పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు**

**కరీంనగర్ ఆగస్టు 17 పీపుల్స్ డైరీ :** గత రెండున్నర సంవత్సరాల కాలంగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్ , రియంబర్స్మెంట్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని మంత్రి పొన్నం ఇంటి ముట్టడి. విద్యార్థుల చదువులకు పేదరికం ఆటంకం కాకూడదని రాజ్యాంగ హక్కుగా రియంబర్స్మెంట్ పథకాన్ని రూపొందించిన పాలకులు నేడు ఆ రాజ్యాంగ హక్కును నిర్వీర్యం చేస్తూ సంవత్సరాల తరబడి విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల భవిష్యత్ చదువులకు ప్రభుత్వాలే ఆటంకంగా మారాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలు మూసివేసి నిరసన తెలిపినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం సోయిలేదని అన్నారు. కాలయాపన కోసం కమిటీలు వేసి రెండు సంవత్సరాలు జాగ్రత్తగా రియ oబర్స్మెంట్ ఇవ్వలేదని ఈ విషయంపై న్యాయస్థానాలు స్పందించి విద్యార్థుల అకౌంట్ ల లో స్కాలర్షిప్లు తక్షణమే చేయాలని చెప్పినా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేకుండా రోజురోజుకు మరింత జాప్యం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అనుసరించే ఈ విధానం మూలంగా ఇంజనీరింగ్, మెడిసిన్,ఫార్మసీ,డిగ్రీ ఇంటర్ విద్యార్థుల నుండి విద్యా సంస్థల యాజమాన్యాలు చదువులు పూర్తి అయినా సర్టిఫికెట్ ఇవ్వకుండా విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. ఆగస్టు 20 లోపు కోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల చదువుల కోసం రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు వెల్దిరాజు మానుపాటి కార్తీక్, మానుపాటి సవర్ధన్, కట్ట శ్రీకర్, వంశీ ,అరుణ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మిపై బీఆర్ఎస్ ధర్నా.. రాజకీయ రగడ

- **పథకం ఆపేశారని ఆధారం చూపండి**
- **యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగు రాకేష్ వంజరి**

**మేడ్చల్ ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ):-** కళ్యాణ లక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాపై రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారని మేడ్చల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగు రాకేష్ వంజరి ఆరోపించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని రాజకీయ అంశంగా మార్చడం సరికాదని ఆయన అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందేలా ప్రభుత్వంతో కలిసి పనిచేయాల్సిన



బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందన్నారు. పదేళ్ళ అధికారంలో ఉన్న సమయంలో పేదల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు కళ్యాణ లక్ష్మి పథకం గుర్తుకు రావడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని రాకేష్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు, పథకాల పరిస్థితిపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులపైనే ఉందన్నారు.

**ఆధారం ఎక్కడ?**

"కళ్యాణ లక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు అందుకు ఆధారం చూపాలి. GO ద్వారా పథకాన్ని రద్దు చేశారో వెల్లడించాలి. ఆధారం లేకుండా ఆరోపణలు చేస్తూ పేదల పేరుతో రాజకీయాలు చేయడం సరికాదు" అని లవంగు రాకేష్ వంజరి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. మేడ్చల్ ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, రాజకీయ డ్రామాలకు స్వస్తి పలికి నిజమైన ప్రజా సమస్యలపై పోరాడాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం బీఆర్ఎస్ మహా ధర్నా

- **కీసర తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకుల ఆందోళన**

**మేడ్చల్, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ):** పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కీసర తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు కీసర గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు చినింగని బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా వివాహ సమయంలో పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిందన్నారు. ప్రస్తుతం ఈ పథకాలను నిలిపివేస్తున్నారనే ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పథకాల అమలులో జాప్యం లేకుండా, అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలని నాయకులు కోరారు. ధర్నాలో కీసర గ్రామ మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు శీలం శ్రీనివాస్, రాగుల రమేష్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు గోరంటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ, అంబేద్కర్ సంఘం ప్రధాన



కార్యదర్శి తుడుం శ్రీనివాస్, యువత అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్, హరి గౌడ్, రాజలింగం, ఎర్ర సాయిలు తదితరులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం అందేలా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిరంతరా యంగా కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గొల్లకురుమల హక్కుల కోసం ఐక్య పోరాటానికి పిలుపు

- **లింగాపూర్‌లో రెపరెపలాడిన జెండా**
- **30 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం**

**మేడ్చల్ ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ):-** గొల్ల, కురుమల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మేడ్చల్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సంఘం ఏర్పడి మూడు దశాబ్దాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సంఘం సభ్యుల్లో ఉత్సాహాన్ని నింపింది.గ్రామ సొసైటీ అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు సానం మల్లేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1996 ఆగస్టు 22న ఏర్పడిన సంఘం 2026 ఆగస్టు 22 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోందని తెలిపారు. ఈ మూడు దశాబ్దాల కాలంలో గొర్రెలు, మేకల పెంపకదారుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు.

**సంక్షేమానికి మరింత భరోసా కావాలి**



గొల్ల, కురుమ కుటుంబాలకు ప్రభుత్వం మరింత సామాజిక, ఆర్థిక భరోసా కల్పించాలని సానం మల్లేష్ కోరారు. 50 సంవత్సరాలు దాటిన వారికి ప్రత్యేక ఆర్థిక భద్రత కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. చదువుకున్న గొల్ల, కురుమ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

**మహాసభలకు భారీగా తరలిరావాలి**

చెంగిచెర్లలో జరగనున్న నాలుగో మహాసభలను విజయవంతం చేసేందుకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో సభ్యులు తరలిరావాలని సానం మల్లేష్ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు, ప్రతి గ్రామం నుంచి వాహనాలతో మహాసభకు తరలిరావాలని కోరుతూ "ఇంటికో మనిషి.. ఊరుకో బండి" నినాదంతో ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.

**ఐక్యతే బలం**

గొల్ల, కురుమల సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. సంప్రదాయ వృత్తిని ఆధారంగా చేసుకుని జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు అందేలా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బత్తుల రవి, జనరల్ సెక్రటరీ బత్తుల వీరేష్, కమిటీ సభ్యులు జి. మహేష్, బి. ఆంజనేయులు, బి. లక్ష్మణ్, బి. దేవేందర్, ఎస్. కృష్ణ, బి. నవీన్ తదితరులు పాల్గొన్నారు. లింగాపూర్‌లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం గొల్ల, కురుమల ఐక్యతను చాటిచెప్పింది.

# ఆళ్ళపల్లిలో భూ వివాదం..2.5 ఎకరాల్లో ఫెన్సింగ్ ధ్వంసం, గుడిసెలు వేయడానికి ప్రయత్నం



**ఆళ్ళపల్లి ఆగస్టు 17(పీపుల్స్ డైరీ) :** ఆళ్లపల్లి మండలంలో భూమి విషయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎస్టీ మహిళ తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి ఫెన్సింగ్ ధ్వంసం చేశారని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసింది. టేకులపల్లి మండలం కోయగూడెంకు చెందిన కొమరం ప్రియదర్శిని ఆళ్లపల్లి మండల తహసీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులోని వివరాల ప్రకారం... ఆమె ఆళ్లపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ ఖాజా (లేట్) మేనల్లుడు మొహమ్మద్ జావీద్‌ను 2014లో వివాహం చేసుకున్నారు. వివాహానంతరం సయ్యద్ ఖాజా తన స్వాధీనంలోని 2.5 ఎకరాల భూమిని పానీ నకల్ ఆధారాలతో బ్రతుకుతెరువు కోసం తనకు చిరు కానుకగా ఇచ్చారని పేర్కొన్నారు. ఆ భూమిలో గత 12 ఏళ్లుగా సాగు చేస్తున్నానని, 6 ఏళ్ల క్రితం జామాయిల్ తోట వేసి, వచ్చిన ఆదాయంతో భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. తన వద్ద ఎస్టీ కోయ హక్కు పత్రాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ క్రమంలో ఈనెల 14, శుక్రవారం ఆళ్ళపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పరమ ఇమ్మానియల్, మలిపెద్ది లాజర్, కరకపల్లి సుధాకర్, మద్దెల వెంకటేశ్వర్లు, మలిపెద్ది ప్రభాకర్, నిట్ట చిరంజీవి, గాద్దుల ప్రసాద్, లక్మల చంద్రశేఖర్, జ్ఞానందం, పరమ చంద్రబాబు తో పాటు మరో 40 మందికి పైగా మహిళలు, పురుషులు తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించారని ఆరోపించారు. తాను వేసుకున్న ఫెన్సింగ్‌ను దౌర్జన్యంగా తెంపివేసి, "ఇది మా భూమి" అంటూ గుడిసెలు వేసుకునేందుకు ప్రయత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను అడ్డుకున్నా వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ఆధారాలు లేకుండా తన భూమిలోకి చొరబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆస్తులకు రక్షణ కల్పించాలని తహసీల్దార్‌ను కోరారు. పానీ నకల్, గిఫ్ట్ పత్రాల కాపీలను ఫిర్యాదుతో జతచేశారు. ఈ ఘటనతో ఆళ్లపల్లిలో కలకలం రేగింది. పోలీసులు, రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

# ప్రజావాణికి విశేష స్పందన.. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారుల భరోసా



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో మరోసారి విశేష స్పందన లభించింది. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్, జిల్లా రెవెన్యూ అధికారి మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. మొత్తం 92 మంది తమ సమస్యలపై అర్జీలు సమర్పించగా.. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.



### సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదని ఫైజాన్ అహ్మద్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీంతో ప్రజావాణిలో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశతో ప్రజలు తమ అర్జీలను అధికారులకు అందజేశారు.

### భూ సమస్యల నుంచి పౌర సమస్యల వరకు

ఈసారి ప్రజావాణిలో ప్రధానంగా రెవెన్యూ, భూ వివాదాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా తదితర సమస్యలపై వినతులు వచ్చాయి. అలాగే ఆసరా పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను కూడా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

### అర్జీలపై చర్యలు ఎప్పుడో?

ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యలను అధికారులకు తెలియజేస్తున్న నేపథ్యంలో.. అందిన 92 వినతులపై సంబంధిత శాఖలు తీసుకునే చర్యలే కీలకం కానున్నాయి. కేవలం అర్జీల స్వీకరణకే పరిమితం కాకుండా, వాటి పరిష్కారానికి స్పష్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కరించే ప్రక్రియను అధికారులు మరింత సమర్థవంతంగా అమలు చేస్తే ప్రజావాణి లక్ష్యం మరింత సార్థకమవుతుంది. కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మయూర ఇండియా కంపెనీ ఎదుట కార్మికుల నిరసన




- **చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌పై తక్షణ చర్చలకు డిమాండ్.. ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన**

**మేడ్చల్ ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పరిధిలోని మయూర ఇండియా కంపెనీ ఎదుట ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు దిగారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తమ న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళనకు బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు శంభు ప్రభాకర్ మద్దతుగా నిలిచి ధర్నాలో పాల్గొన్నారు.

### చర్చలతోనే పరిష్కారం.. కార్మికుల డిమాండ్

చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌పై యాజమాన్యం తక్షణమే చర్చలు ప్రారంభించి, కార్మికులకు ఆమో దయోగ్యమైన న్యాయబద్ధమైన పరిష్కారం కుదుర్చుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కార్మికులపై కక్షసాధింపు చర్యలు, వేధింపులు నిలిపివేయాలని స్పష్టం చేశారు.

### డిస్మిస్ చేసిన వైస్ ప్రెసిడెంట్‌ను విధుల్లోకి తీసుకోవాలి

డిస్మిస్ చేసిన వైస్ ప్రెసిడెంట్ కె. బాలమల్లేష్‌ను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఉద్యోగులు ప్రధాన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.టిడిపి ఇన్సెంటివ్‌లు చెల్లించాలని డిమాండ్ 2022లో కోత విధించిన కేటిపి ఇన్సెంటివ్‌లను వెంటనే చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. గతంలో తమకు అందాల్సిన ప్రోత్సాహకాలను నిలిపివేయడం వల్ల కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.

### కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణకు పిలుపు

కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళనకారులు కోరారు. సమాన పనికి తగిన హక్కులు, భద్రత కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని వారు పేర్కొన్నారు.

### హక్కుల కోసం ఐక్య పోరాటం

ఉద్యోగుల సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదని, కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలని ఆందోళనకారులు పేర్కొన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరారు. న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను కొనసాగిస్తామని ఉద్యోగులు స్పష్టం చేశారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అమలు చేయాలి

### మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం ముట్టడించిన బీఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్, ఆగస్టు 17(పీపుల్స్ డైరీ):-** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించి, అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మేడ్చల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకులు ముట్టడించారు. బీఆర్ఎస్ నాయకులు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ఎదుట బైఠా యించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అనుషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందించాలని కోరారు.పథకాలను అమలు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ఎల్లంపేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తా..

- **తెలంగాణ రాజ్యాధికార పార్టీ వరంగల్ జిల్లా 19వ డివిజన్ అధ్యక్షురాలిగా దాసరి శ్రీదేవి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆమెకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.**



**కాశిబుగ్గ ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క వరంగల్ జిల్లా అధ్యక్షురాలు గరిగె సుమతి జిల్లా అధ్యక్షులు పెండాల సంపత్ పటేల్ దాసరి శ్రీదేవి కి నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఎవరెంతో వారికి అంత" అనే నినాదంతో ముందుకు పోతున్న తరుణంలో, గత 78 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయమే జరుగుతోందని అన్నారు. బీసీలు కేవలం ఆధిపత్య వర్గాలు, అగ్రకులాల పల్లకిని మోసే బోయీలుగానే మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చే వరకు నిద్రపోయేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే, నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, 19వ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. మహిళలను పార్టీతో మరింత అనుసంధానం చేస్తూ, ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, 19వ డివిజన్‌లో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని దాసరి శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాచర్ల రచన , కార్యదర్శి కూచిన సునీత , హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ,బిక్షపతి మహిళా నాయకులు మాధవి , వెంకటరమణ , కార్యకర్తలు సంధ్య, ఉమా,మానస విజయ సరూప స్రవంతి, అన సూర్య రాజేశ్వరి నాగ లక్ష్మి భారతి. సుమలత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మేనేజర్‌ని సన్మానించిన మున్సిపల్ చైర్మన్




### ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు పొందిన మున్సిపల్ మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి ని, ఆర్ఐ భాస్కర్ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**జమ్మికుంట అగస్ట్ 17పీపుల్స్ డైరీ :** ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నుండి వెలువడి నా ఉత్తమ సేవ పురస్కార్ అవార్డు అందుకున్న జమ్మికుంట మున్సిపల్ అధికారులు మేనేజర్ గుర్రాల రాజిరెడ్డి కి ఆర్ఐ భాస్కర్ కి హార్దిక శుభాకాంక్షలు హార్దిక శుభాకాంక్షలు ఘనంగా సన్మానించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ మేనేజర్ , ఆర్ఐ అవార్డ్స్ అందుకోవడం చాలా సంతోషకరం రానున్న రోజులలో ప్రజలకు మరింత సేవను అందించి ఉన్నత స్థానంలో ఉండి మరిన్ని ఇలాంటి అవార్డ్స్ అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకమారు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ గౌరవ కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా.

### కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలకు అమలుకు డిమాండ్



**సైదాపూర్ ఆగస్టు 17 ( పీపుల్స్ డైరీ) :** కళ్యాణలక్ష్మి పథకం రైతు బీమా పథకం కొనసాగించాలని ఈ పథకం పై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ - హుస్నాబాద్ ప్రధాన రహదారి పై సైదాపూర్ కొత్త బస్టాండ్ వద్ద ధర్నా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ ప్రారంభించిన కల్యాణలక్ష్మి పథకం వల్ల పేద ప్రజలకు న్యాయం ఆర్థిక స్తోమత జరుగుతుందని అన్నారు. గ్రామాల వారీగా నిరసనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమం లో భాగంగా మండల తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ గారికి పెద్ద సంఖ్యలో భారత రాష్ట్ర సమితి శ్రేణులు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సోమరపు రాజయ్య సింగిల్ విండో అధ్యక్షులు బిళ్ళవెంకటరెడ్డి. పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి సర్పంచులు రజనీకాంత్ చిరంజీవి శ్రీకాంత్ రవీందర్రావు గోపాల్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వివిధ ఉపసర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్ఎస్వి నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయవద్దు

### సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి-ట్రైన్ కలెక్టర్ పి హరిప్రసాద్



**సైదాపూర్ ఆగస్టు 17 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగా అర్జీదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ మండల పరిషత్ కార్యాలయంలో మీటింగ్ హాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ లో ప్రజావాణి 9 దరఖాస్తులు రాగా వాటిని కరీంనగర్ జిల్లా ట్రైన్ కలెక్టర్ పి హరి ప్రసాద్ తనిఖీ చేశారు రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రంలోని ప్రజావాణి ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను మండలంలోని అధికారులు ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేయాలని నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు ఉంటాయని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి యాదగిరి నాయక్ తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఎంపీ ఓ బసీరుద్దీన్ మండల స్థాయి అధికారులు వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ సిబ్బంది అర్జీదారులు పాల్గొన్నారు

# గ్రామపటంపై వనరుల పటం వ్యవసాయ విద్యార్థుల ప్రదర్శన



**కమలాపూర్ ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వరంగల్‌కు చెందిన 4వ సంవత్సరం ఆర్ ఏ డబ్ల్యూ ఈ పి విద్యార్థులకి కేటాయించిన గ్రామాల్లో భాగంగా గూడూరు గ్రామంలో పి ఆర్ ఏ (గ్రామీణ అభివృద్ధి అవగాహన కార్యక్రమం) నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వరంగల్ అసోసియేట్ డీన్ డా. వి. రవీంద్ర నాయక్ , టి ఆర్ వి కె కో-ఆర్డినేటర్ నర్సయ్య , విశ్వవిద్యాల య ప్రొఫెసర్లు మరియు ఏ ఈవో ప్రశాంత్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ పటం, వనరుల పటం, పై చార్ట్, బార్ గ్రాఫ్, చాపటి పటం తదితరాలను రూపొందించి, వాటి ద్వారా గ్రామంలోని వనరులు, పరిస్థితులు గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను రైతులకు వివరించారు. అలాగే గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

# కుర్మపల్లినీ ప్రత్యేక గ్రామపంచాయతీ కోసం ప్రజావాణిలో దరఖాస్తు




**సైదాపూర్ ఆగస్టు 17 ( పీపుల్స్ డైరీ) :** కురుమ పల్లెను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు రామచంద్రపూర్ తో కలిసి ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉన్న కురుమ పల్లెను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రామచంద్రపురం గ్రామస్తులు హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే కాగా ఈరోజు జరిగిన ప్రజావాణిలో కార్యక్రమంలో గ్రామస్తులు అభివృద్ధి పారిశుధ్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు త్వరగా అందడం లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ కలిసి రాజకుమార్ సాయి ప్రజావాణిలో కురుమ పల్లెను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి పత్రం అందజేశారు

# ఆవాస విద్యాలయంలో ఏం జరుగుతోంది..?

## విద్యార్థిపై ఉపాధ్యాయుడి దాడి .. రాత్రిళ్లు ఉలిక్కిపడుతున్న బాలుడు.. తల్లిదండ్రుల ఆవేదన





**జమ్మికుంట అగస్ట్ 17పీపుల్స్ డైరీ.** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లో కాగజ్‌నగర్ కు సంబందించిన విద్యార్థి, ని విద్యతో పాటు భద్రత, క్రమశిక్షణ, మానవీయ విలువలు నేర్పాల్సిన ఆవాస విద్యాలయంలో ఓ విద్యార్థిపై ఉపాధ్యాయుడు దాడి కలకలం రేపుతున్నాయి. ఘటన వెలుగులోకి రావడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యార్థి తండ్రి రాములు తెలిపిన వివరాల ప్రకారం.. వైకుంఠం అనే ఉపాధ్యాయుడు తన కుమారుడిని తీవ్రంగా కొట్టినట్లు, ఈ ఘటనతో బాలుడు తీవ్ర భయాందోళనకు గురై, రాత్రివేళల్లో ఉలిక్కిపడుతూ నిద్రలేస్తున్నాడని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. చదువు చెప్పాల్సిన గురువు ఇలా ప్రవర్తించడం తమ కుటుంబాన్ని తీవ్ర మనస్తాపానికి గురిచేసిందన్నారు.

**తల్లిదండ్రులు వెళ్లినా.. సమస్యకు పరిష్కారం ఎక్కడ? :** బాలుడిపై దాడి విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడిని ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీకాంత్ వ్యవహరించిన తీరు తమకు తీవ్ర నిరాశ కలిగించిందని తండ్రి ఆరోపించారు. విద్యార్థుల భద్రతపై బాధ్యత వహించాల్సిన హెడ్‌మాస్టర్ పై ఎందుకు కఠిన చర్యలు తీసుకోలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పిల్లాడి తాత ఆసుపత్రిలో ఉండగా.. తల్లిని అవసా పాఠశాల కి టీసీ కోసం తీసుకెళ్లగా అసభ్యంగా మాట్లాడారాని తండ్రి ఆవేదన ? విద్యార్థి తాత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో, తన కుమారుడి తల్లిని పాఠశాలకు తీసుకెళ్లి టీ.సీ. ఇచ్చే సందర్భంలో కూడా అసభ్యంగా మాట్లాడారని తండ్రి రాములు తెలిపారు. దీంతో ఇప్పటికే కుమారుడి పరిస్థితితో బాధపడుతున్న కుటుంబానికి మరింత మనోవేదన కలిగిందన్నారు.

**టీ.సీ. ఇచ్చారు.. ఫీజు డబ్బులు మాత్రం ఇవ్వలేదు ? :** విద్యార్థికి టీ.సీ. ఇచ్చి పాఠశాల నుంచి పంపించారని తండ్రి తెలిపారు. తాను రూ. 25 వేల ఫీజు చెల్లించానని, రెండు నెలల భోజన ఖర్చులకు సంబంధించిన డబ్బులు తీసుకుని మిగిలిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని కోరగా, "డబ్బులు ఇవ్వం.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో" అంటూ బెదిరింపు ధోరణిలో మాట్లాడారని రాములు అన్నారు. నిజమైతే విద్యార్థిపై దాడి చేసిన ఉపాధ్యాయుడిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? విద్యార్థి మానసిక పరిస్థితిని పాఠశాల యాజమాన్యం ఎందుకు పట్టించుకోలేదు? ఫీజు విషయంలో తల్లిదండ్రుల ఆరోపణలకు యాజమాన్యం సమాధానం ఏమిటి? అన్న ప్రశ్నలు ఇప్పుడు ముందుకొస్తున్నాయి.

**ఆవాస విద్యాలయం.. భద్రత ఎక్కడ? బాధ్యత ఎవరిది?:** విద్యార్థులను తల్లిదండ్రులు నమ్మకంతో ఆవాస పాఠశాలల్లో చేర్పిస్తారు. పిల్లల సంరక్షణ, భద్రత పాఠశాల యాజమాన్యంపై కీలక బాధ్యత. అలాంటి చోట విద్యార్థిపై దాడి జరిగిందన్న ఆరోపణలు రావడం అత్యంత తీవ్రమైన విషయం. ఘటనపై సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, చెర్యలు తీసు కున్నారా?"చదువు చెప్పాల్సిన చేతులు.. పిల్లలపై దాడి చేయడానికి కాదు" అసలు విద్యోదయ ఆవాస విద్యాలయంలో ఏం జరుగుతోంది? విద్యార్థుల భద్రతపై పర్యవేక్షణ ఎక్కడ? బాధ్యత వహించాల్సిన అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా?.

# పెద్ద ఎత్తున ధర్నా

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతు బీమా లాంటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం ఎత్తివేయాలని దానికి నిరసనగా ధర్నా..

**చిగురుమామిడి,ఆగస్టు17 (పీపుల్స్ డైరీ):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ఆదేశం సారం. చిగురుమామిడి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మామిడా అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కేసీఆర్ తలపెట్టిన రైతు బీమా అయితేనేమి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి బలహీనవర్గాలకు చేయూతనిచ్చే పథకాన్ని అక్రమంగా కోర్టులో కేసులు పెట్టించి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేయాలని చూస్తున్నారు దొంగ హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని గద్దతించేందుకు రైతులు ప్రజలు మహిళా సోదరీమణులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా రమణారెడ్డి బేతి రాజు రెడ్డి జిల్లా నాయకులు సాంబార్ కొమురయ్య మాజీ అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి ఉపాధ్యక్షులు పెసర రాజేశం మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు బిసి సెల్ అధ్యక్షులు సత్యనారాయణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వపాషా గ్రామ శాఖ అధ్యక్షులు ఆకారం శివప్రసాద్ పిల్లి వేణు శ్యాంకుల సంపత్ రెడ్డి కత్తుల రమేష్ ఎస్కే సిరాజ్ రావుల వెంకన్న పరిపాటి రవీందర్ రెడ్డి ఉపసర్పంచ్లు గిట్ల తిరుపతిరెడ్డి కాసర్ల హరీష్ వార్డ్ మెంబర్ మాచర్ల రమేష్ మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్ సన్నీల వెంకటేశం నాయకులు శరభందరెడ్డి మహంకాళి కొమురయ్య నిలిగొండ దశరథం రమేష్ బెజ్జంకి సంపత్ మేదర రవి సోషల్ మీడియా ప్రవీణ్ కుమార్ యాదవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొలాన్ని తలపిస్తున్న రహదారి..నాట్లు వేసి నిరసన బి జే పి నాయకులు



**ఎల్కతుర్తి ఆగస్టు 17 ( పీపుల్స్ డైరి ) :** ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట హైవేకు కూతవేటు దూరంలో ఉన్న చింతలపల్లి దామెర, సోమదేవరపల్లి, ధర్మసాగర్, రహదారి పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. ఎల్కతుర్తి సర్కిల్ వద్ద గత నాలుగు నెలలుగా రోడ్డు బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం బిజెపి నాయకులు రహదారి గుంతలపై వరి నాటు వేసి నిరసన తెలిపారు. అనంతరం మంతుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం దురదృష్ట కరం అన్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఒకవైపు హైవే నిర్మాణ పనుల్లో తీసిన నాలా, మరోవైపు సరిగా లేని రహదారి కారణంగా వాహనదారులు, పాదచారులు ఈ బురద నీటిలో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యవసర పనుల కోసం వెళ్లే ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఆనికుమార్, చిదిరాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కడారి ప్రసాద్, కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా కార్యదర్శి సామల సురేష్ రెడ్డి, మండల కార్యదర్శులు మాటూరి విద్యాసాగర్, కోడం రమేష్, చిర్ర శ్రీనివాస్, గణేష్ శ్రీనివాస్, కోశాధికారి హింగేదేవరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి సంపత్ రావు, దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం నాగరాజు, వివిధ మోర్చాల అధ్యక్షులు ఘనబోయిన నాగరాజు, పోలు నరేష్, నాంపల్లి మమత, సీనియర్ నాయకులు ముషీకే వెంకటేష్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, పల్లెపాటి మధుకర్, పెరుగు మధు, నంపెల్లి అశోక్, ఠాగూర్ శ్యాంసింగ్, సంపత్ రావ్. సింగనబోయిన రాజు, సల్వాల కిరణ్, బీట్ల లింగన్న, మాచర్ల తిరుపతి, సాతురి ప్రభాకర్, వడ్లకొండ రాజు, శుభవర్ధన్, కపివర్ధన్, మడిపల్లి కొమురయ్య, రాజేందర్, చేరాల రంజిత్, సూర్యనారాయణ జి. శ్రీనివాస్, గూడెల్లి దశరథం తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై ఆంక్షలు వద్దు...

- హుస్నాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ధర్నా.. రాస్తారోకో



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 17 :** హుస్నాబాద్: పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం హుస్నాబాద్‌లో ఆందోళన చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచేందుకు నాటి సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 51 వేల నుంచి రూ. 1,00,116 వరకు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ పథకాలతో లక్షలాది పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందన్నారు.

### హామీలు అమలు చేయాలి..

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సతీష్‌కుమార్ విమర్శించారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇప్పుడు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపైనా ఆంక్షలు విధించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. పేదల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కోతలు.. ఎగవేతలు.. కూల్చివేతలు' అంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పేదల కన్నీళ్లు తుడిచేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ , రైతు బీమా, రైతుబంధు పథకాలను యథావిధిగా కొనసాగించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నా

- జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్
- పలువురు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు అరెస్ట్..
- సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలి..

సావుల ఆదిత్య-ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు

**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 17 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం సాంకేతిక విద్యను 'శక్తి' విభాగంలో విలీనం చేస్తూ తీసుకొచ్చిన జీఓ నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు సావుల ఆదిత్య మాట్లాడుతూ.. ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగిస్తూ పాలిటెక్నిక్ విద్యను మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నాయని తెలిపారు. పాలిటెక్నిక్, ఐటీఐ, లేబర్ డిపార్ట్‌మెంట్‌లను ఒకే విభాగం కిందకు తీసుకురావడం వల్ల సాంకేతిక విద్యా వ్యవస్థకు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆరోపించారు. విలీనాలపై దృష్టి పెట్టకుండా కళాశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక కోర్సులు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల అనుసంధానం, మెరుగైన ప్లేస్‌మెంట్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 97ను వెంటనే వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని, ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడిస్తామని సావుల ఆదిత్య హెచ్చరించారు. విద్యార్థుల రాస్తారోకో నేపథ్యంలో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆందోళన విరమించాలని నచ్చజెప్పారు. విద్యార్థులు వినకపోవడంతో పలువురు ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, జిల్లా ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ చరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాహుల్, నగర కార్యదర్శి రాజు, నగర ఉపాధ్యక్షులు సంతోష్, అంజి, మేఘన, రవళి, సంధ్యతో పాటు వందలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

## సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు అవకాశం

- 32-హుస్నాబాద్ నియోజకవర్గంలో 2.30 లక్షల మంది ఓటర్లు...
- వి. రామ్మూర్తి -హుస్నాబాద్ ఆర్డీఓ




**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 17** 32-హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను సోమవారం విడుదల చేసినట్లు ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్‌ఓ), ఆర్డీవో తెలిపారు. జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం 2,30,222 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,13,501 మంది పురుషులు, 1,16,715 మంది మహిళలు, ఆరుగురు తృతీయ లింగ ఓటర్లు ఉన్నారు.

### 16 వరకు అభ్యంతరాలు

ముసాయిదా ఓటర్ల జాబితాను ఈఆర్‌ఓ కార్యాలయంతోపాటు సంబంధిత అన్ని పోలింగ్ కేంద్రాల్లో కార్యాలయ వేళల్లో పరిశీలించవచ్చని అధికారులు తెలిపారు. ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. పేరు చేర్పు కోసం ఫారం-6, పేరుపై అభ్యంతరానికి ఫారం-7, వివరాల్లో మార్పులు, సవరణలకు ఫారం-8 ద్వారా సెప్టెంబర్ 16లోపు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు.

### 18 ఏళ్లు నిండేవారికి అవకాశం

సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఈఆర్‌ఓ కార్యాలయంతోపాటు సంబంధిత తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఏఈఆర్‌ఓలకు అందజేయవచ్చని తెలిపారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకునే అర్హులైన పౌరులు సైతం ఫారం-6 ద్వారా ముందస్తుగా ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవాలని ఈఆర్‌ఓ కోరారు.

# కదం తొక్కిన కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారులు

- కరీంనగర్ డెయిరీ నుండి కలెక్టరేట్ వరకు 10వేల మంది పాడి రైతులతో భారీ నిరసన ర్యాలీ..

చిగురుమామిడి,ఆగస్టు17 (పీపుల్స్ డైరీ): పెండింగ్ లో ఉన్న లీటర్ కు నాలుగు రూపాయల ఇన్సెంటివ్ ను వెంటనే విడుదల చేయాలని సుందరగిరి కరీంనగర్ డైరీ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన రైతులు ప్రతి పాడి రైతుకు 50శాతం సబ్సిడీపై రెండు పశువులను కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్. ధరణిలో కరీంనగర్ డెయిరీ పేరు మీద ఉన్న భూములను భూభారతిలో తెలంగాణ ఫెడరేషన్ పేరు మీద మార్చడాన్ని వ్యతిరేకిస్తూ పాడి రైతు ఆగ్రహం. పెద్ద ఎత్తున తరలివచ్చిన పాలఉత్పత్తిదారులు. లక్ష కుటుంబాల పాడి సంస్థ కరీంనగర్ డెయిరీ విచ్చినానికి కుట్ర. ప్రభుత్వం స్పందించకుంటే విడతల వారీగా మహా ఉద్యమాలు తప్పవని హెచ్చరిక.



పీపుల్స్ డైరీ
వరంగల్
మంగళవారం, 18 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 157


# చాటుమాటు ఫొటోలతో ట్రాఫిక్ నిబంధనలకు తూట్లు



పీపుల్స్ డైరీ ప్రతినిధి వరంగల్



- నిద్రావస్థలో ట్రాఫిక్ సిబ్బంది - మొబైల్‌లో మునుగుతున్న వైనం
- ట్రాఫిక్ స్తంభించినా పట్టించుకోకుండా ప్రవర్తిస్తున్న సిబ్బంది
- బట్టలబజార్, చౌరస్తా,పోచమ్మ మైదాన్,ఎంజీఎం సెంటర్లో ట్రాఫిక్ రద్దీ
- సెంటర్లో ఫ్రీ లెఫ్ట్ పాటించని వాహనదారులు
- చోద్యం చూస్తూ ముచ్చట్లలో మునుగుతున్న ట్రాఫిక్ సిబ్బంది
- చాటు మాటుగా ఫోటోలు తీస్తూ జరిమానాలు విధిస్తున్న సిబ్బంది
- సరైన పత్రాలు లేకున్నా పర్వాలేదు నో హెల్మెట్ జరిమానాలు వందల్లో
- బలవంతపు వసూళ్లు లబోదిబో మంటున్న వాహనదారులు
- జూమ్ కెమెరాలు ఉన్నప్పటికీ ఫోటోలతో జరిమానాలు
- కేవలం ఫోటోలు తీయటానికి పరిమతమవుతున్న కొందరు
- ఉన్నతాధికారులు దృష్టి సారించాలని వాహనదారుల వేడుకోలు

వరంగల్ నగరంలో ట్రాఫిక్ ఇక్కట్లు తొలగేలా లేదు. ఎంత మంది సిబ్బంది ఉన్నప్పటికీ ట్రాఫిక్ నియంత్రించడంలో అట్టర్ ఫ్లాప్ అయినట్టే తెలుస్తుంది వరంగల్ ప్రధాన రహదారుల్లో చౌరస్తా బట్టల బజార్ పోచమ్మ మైదాన్ ఎంజీఎం ములుగు రోడ్డు ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తుంది ఇక అక్కడ విధులు నిర్వర్తించే సిబ్బంది గురించి చెప్పనక్కరే లేదు కేవలం జరిమానాలు, మొబైల్‌లో రీల్స్, ఇద్దరేసి ఉన్నదగ్గర ముచ్చట్లలో మునిగిపోతూ ట్రాఫిక్ ను పట్టించుకోవటం లేదనే వాదనలు వినపడుతున్నాయి వరంగల్ నగరంలో జంక్షన్‌లలో జూమ్ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ చాటు మాటుగా కెమెరాలతో ద్విచక్ర వాహనదారుల ఫోటోలు తీయటం అవి రెండు రోజుల తరవాత మెసేజ్ రూపంలో మొబైల్‌కి రావటంతో వాహనదారులు అవక్కవుతున్నారు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం సెల్ ఫోన్ కెమెరాల ద్వారా ఫోటోలు తీయకూడదని న్యాయస్థానం తేల్చి చెప్పినప్పటికీ ఇక్కడ మాత్రం అమలులోనే ఉంది అను నిత్యం పలు మార్లు తిరుగుతున్న వాహనదారులకు ఒక్కోసారి రెండేసి జరిమానాలు విధిస్తున్నారనే వాదనలు వినవస్తున్నాయి చాటు మాటుగా కెమెరాలతో ఫోటో తీస్తూ జరిమానా పై దృష్టి సారిస్తున్న సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణలో ఎందుకు ఫెయిల్ అవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఫ్రీ లెఫ్ట్ అంటూ పోస్ట్ ఆఫీస్ పోచమ్మ మైదాన్ ఎంజీఎం సర్కిల్‌లో ఏర్పాటు చేశారు వాహనదారులు ఆటోలు అటుగా ప్రయాణించి రాంగ్ రూట్ లో వెళుతున్నారని గమనిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది వారిని నివారించటంలో విఫలం అవుతున్నారు ఉదయం నుండి మొదలెడితే అర్ధరాత్రి వరకు వాహనదారులకు ఎలా జరిమానాలు విధించాలి ప్రభుత్వ టార్గెట్ ఎలా పూర్తి చేయాలి టార్గెట్ ఎలా విభజించాలని ఆలోచనల్లో అధికారులు తలమునకలవుతున్నారు డ్రంక్ అండ్ డ్రైవ్, సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విదిస్తున్నారు తప్ప రాంగ్ రూట్,మైనర్ రైడింగ్, ట్రిబుల్ రైడింగ్ వంటివి వదిలేస్తూ ఫొటోలు తీస్తే కేవలం హెల్మెట్ లేదని కనపడుతూ ప్రాథమిక మాధ్యమంలో ఫోటో తో సహా చూపెడుతూ వాహనదారుల పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి చాటు మాటుగా ఫోటోలు తీస్తే కేవలం హెల్మెట్ లేదనే కనపడుతుంది అందుకు రూపాయలు 135 నుండి 235 వరకు జరిమానా విదిస్తే సరిపోతుందా అది వాహనం దొంగిలించబడిందా లేదా వాహనంలో నిషేధిత గుట్కా గంజాయి సరఫరా అవుతుందా లేదా అనేది ఎలా తెలుస్తుందని ద్విచక్ర వాహనదారులు ధ్వజమెత్తుతున్నారు సామాన్య వాహనదారులపై కాకుండా మద్యం సేవించి కార్లు అంబులెన్స్ లు సైతం నగరంలో తిరుగుతున్నాయని ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి సారించి సక్రమమైన పద్ధతిలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సిబ్బందికి ట్రైనింగ్ తో పాటు విధులు ఎలా నిర్వర్తించాలనే వాటి పై దృష్టి సారించాలని ట్రాఫిక్ ఉన్నతాధికారులను వాహనదారులు వేడుకుంటున్నారు.

# కోట్లు తిన్నారు..

(2 పేజి తరువాయి...)

ఇక సీనియర్ల మాటను ఎవరు వింటారనేది ఆయన మార్క్ ప్రశ్నా బాణం.. "ూశ్రీంశీ =ముుం - ఎద్దు.. దద్దమ్మ.. శాసన మండలిలో నేతల తిట్ల పర్వం ఇక ఎమ్మెల్యే మేఘారెడ్డిపై చిన్నారెడ్డి చేసిన ఆరోపణలు ఒక రేంజ్‌లో ఉన్నాయి. నియోజకవర్గాన్ని అవినీతిమయం చేశారని.. అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఐటీ టవర్ పనులు, నర్సింగాయిపల్లి పీజీ సెంటర్ రూ.9 కోట్ల గర్ల్స్ హాస్టల్, రూ.15 కోట్ల బాయ్స్ హాస్టల్ పనులకు ఎమ్మెల్యే గారే స్పీడ్ బ్రేకర్లు వేశారట. కారణం ఏంటయ్యా అంటే... ఆ కాంట్రాక్టర్ మనాయన కాదు అని.. "మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కలిసి కోట్లు నమిలేశారు.. నా రాజకీయ భవిష్యత్తును దెబ్బతీయాలని చూస్తే చూస్తూ ఊరుకోను" అని చిన్నారెడ్డి హెచ్చరించారు. మొత్తానికి కాంగ్రెస్‌లో పదవులు, టికెట్లు రాని సీనియర్ల అసంతృప్తి 'జీవన్‌రెడ్డి బ్రాండ్' తిరుగుబాటు రూపంలో రూపాంతరం చెందుతుండటం.. శ్రేణులకు సరికొత్త పొలిటికల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తోంది. అయితే ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే మేఘారెడ్డి ఏ రేంజ్‌లో రియాక్ట్ అవుతారో.. అధిష్ఠానం ఈ అసంతృప్తి మంటలను ఎలా చల్లారుస్తుందో వేచి చూడాలి!

# కావేరీ జలాల వివాదం..

## సుప్రీంకోర్టులో తమిళనాడు సర్కారుకు ఊరట..!

(2 పేజి తరువాయి...)

సూచించింది. కర్ణాటక నుంచి తమిళనాడుకు 15 రోజులపాటు రోజూ 3,500 క్యూసెక్కుల నదీ జలాలను విడుదల చేయాలని సీడబ్ల్యూఎంఏ గతంలో ఆదేశించింది. దీనిపై కర్ణాటక నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే కావేరి నీటిలో తమ వాటాను విడుదల చేయడం లో కర్ణాటక ప్రభుత్వం విఫలమైందని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తాజాగా ఆ పిటిషన్‌పై విచారణ జరిగింది.

# డాక్టర్ బండి కుమార్‌కు వందేభారత్ అవార్డు ప్రదానం!





పీపుల్స్ డైరీ హైదరాబాద్

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్‌కు అరుదైన గౌరవం దక్కింది. శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలోని పైడి జయరాజు ప్రివ్యూ థియేటర్ 2వ అంతస్తులో వారు నిర్వహించిన వందేభారత్ జాతీయ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో భాగంగా పత్రికా రంగంలో సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి వందేభారత్ జాతీయ అవార్డును అందజేశారు. ప్రముఖ సినీ గేయ రచయిత జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, వంశీ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ సినీ నటులు పోలాప్రగడ జనార్దన్ రావు (జెన్నీ), కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, రాజ్ ఎంటర్ ట్రైనర్స్, సీఈఓ మునుకోటి డేవిడ్ రాజ్, వందేభారత్ మూవీ డైరెక్టర్ ఆనందలహరి సంస్థ కన్వీనర్ కళారత్న మల్లం రమేష్ చే ఈ అవార్డును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను, సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినందుకు వందేభారత్ జాతీయ సమైక్యత వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగడ్ల హనుమంత రావు, ఖమ్మం నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు కేళోతు దేవ్ సింగ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నేలకొండపల్లి మండల ఇంచార్జి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొట్టం ఆదర్శ్, తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం, తెలంగాణ ఎరుకల సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ రవి, మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రామారావు, జర్నలిస్టు నాగార్జున, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు సన్మానించి, సత్కరించి, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నం

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** సంక్షేమాన్ని సంక్షోభం లోకి నెట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ఉదాసీనతకు నిదర్శనమని ఆయన అన్నారు.

**"ఆడబిడ్డ భారం కాదు.. భరోసా"**

అనే భావనకు గత కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూపం ఇచ్చిందని అన్నారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారంగా మారకుండా అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేసినా లేదా రద్దు చేసే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పువ్వాడ హెచ్చరించారు. కల్యాణలక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తోందని హైకోర్టు నాలుగుసార్లు గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# తప్పు చేసింది ఎన్‌టీఏ అయితే.. శిక్ష విద్యార్థులకా..?

## ఎన్‌టీఏ తీరుపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తీరుపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. యూజీసీ-నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దుచేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్‌గాంధీ ఫైరయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాదిమంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్‌టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్‌టీఏ రద్దు చేసింది. ఎన్‌టీఏ నిర్ణయంవల్ల ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన వేలాది మంది అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, ఫీజులు చెల్లించడం, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు ప్రయాణించాల్సి రావడం జరుగుతోంది. తప్పు చేసింది ఎన్‌టీఏ.. కానీ శిక్ష అనుభవించేది మాత్రం విద్యార్థులా..?' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పరీక్షా వ్యవస్థ విద్యార్థులను దోపిడీచేసే వ్యవస్థగా మార్చిందని రాహుల్ ఆరోపించారు. దేశంలో సరైన పరీక్షా వ్యవస్థ లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లలో ఇదే విషయాన్ని ప్రస్తావించానన్నారు. 'ఇది విద్యావ్యవస్థ కాదు.. డబ్బు, కాలం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తీసుకుని చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వ్యవస్థగా మారింది' అని రాహుల్ విమర్శలు గుప్పించారు. యూజీసీ-నెట్ ప్రశ్నపత్రాలు పరీక్షకు ముందే లీకయ్యాయా..? అని ఆయన సందేహం వ్యక్తంచేశారు. ఈ ప్రశ్నకు ఎన్‌టీఏ ఎందుకు సమాధానం చెప్పడంలేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనన్న రాహుల్ గాంధీ.. ఎన్‌టీఏ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం పరీక్షలు నిర్వహించలేని వ్యవస్థను నిర్మించిందని విమర్శించారు. దాంతో విద్యార్థుల సంవత్సరాలు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.

# ఇక్కడ ఆగ్రహం



(2 పేజి తరువాయి...)

లేకుండా కలిసి పనిచేస్తున్నారు. అన్నా చెల్లెలు ఇద్దరూ లోక్ సభలో సభ్యులుగా ఉన్నారు. సభలో చెల్లెలు బాగా మాట్లాడితే అన్న మెచ్చుకుని కితాబు ఇవ్వడం జరుగుతోంది. అలాగే అన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూంటే పక్కన చెల్లెలు నిలబడి సహకరించడమూ అంతా చూస్తున్నారు. ఇద్దరూ పార్టీ తరపున దేశమంతా పర్యటిస్తున్నారు. పార్టీ నాయకులతో భేటీలు వేస్తున్నారు. కలసికట్టుగా కాంగ్రెస్‌ని నడిపిస్తున్నారు. ఎక్కడా ఆధిపత్య పోరు అన్న సమస్య లేకుండా చూసుకుంటున్నారు. మరి అక్కడ కుదిరిన ఒద్దిక తెలుగు రాజకీయాల్లో అన్నా చెల్లెళ్ళ మధ్య ఎందుకు కుదరడం లేదు అన్నదే అందరికీ కలుగుతున్న ధర్మ సందేహంగా ఉంది.

**నాడు కలసి నేడు వేరుగా :**

ఇక తెలంగాణాలో చూస్తే బీఆర్ఎస్ పార్టీలో కవిత కేటీఆర్ కలసి పనిచేశారు. ఆమె ఎంపీగా ఎమ్మెల్సీగా ఉన్నారు. అలాగే ఎమ్మెల్యేగా మంత్రిగా కేటీఆర్ ఉన్నారు.



పార్టీలో మహిళా నేతగా ఆమెకు గౌరవం ఇస్తే కేటీఆర్ కీలక నేతగా ఉంటూ వచ్చారు, మరి ఎక్కడ తేడా వచ్చిందో ఒక్కసారిగా కవితను సస్పెండ్ చేశారు. దాంతో ఆమె వేరు పార్టీ పెట్టుకున్నారు. తనను పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. అన్న మీద ఆమె విమర్శలు కూడా ఎక్కుబెడుతున్నారు. ఇక ఏపీలో చూస్తే షర్మిల జగన్‌ల కథ కూడా డిటోగానే ఉంది అని అంటున్నారు. రాజకీయ పోరు ఆస్తుల వివాదాలుగా ఎవరికి తోచిన విధంగా వారు వ్యాఖ్యానిస్తున్నారు.





**వైసీపీకి పునాదిగా :**

షర్మిల వైసీపీకి పునాదిగా ఉంటూ వచ్చారు. జగన్ పదహారు నెలల పాటు జైలులో ఉంటే షర్మిల అన్న లేని అండ లేని పార్టీకి అన్నీ తానే అయి ముందుకు నడిపిం చారు. ఆమె సుదీర్ఘమైన పాదయాత్ర చేయడం ద్వారా వైసీపీకి ఊపిరి నిలిపారు. ఆ సమయంలో 18 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే రెండు తప్పించి మిగిలిన పదహారు సీట్లను వైసీపీ గెలుచుకోవడం వెనక జగన్ ఇమేజ్ ఉన్నా షర్మిల పాదయాత్ర కూడా దోహదపడింది అని అంటారు. 2019 ఎన్నికల వేళ కూడా ఆమె పార్టీకి ప్రచారం చేసి పెట్టారు. అయితే ఆమెకు పార్టీలోనే సరైన చోటు లేదని ఆవేదన చెందారని అంటారు. ఇక ఆస్తుల వివాదాలు తోడు అయ్యాయని చెబుతారు. ఏది ఏమైనా షర్మిల వల్ల వైసీపీకి జగన్ కి 2024 ఎన్నికల్లో రాజకీయంగా నష్టం వచ్చింది అన్నది ఒక కఠిన విశ్లేషణగా ఉంది.

**విమర్శణ బాణాలతో :**

ఇక్కడ అన్నా చెల్లెళ్ళు విడిపోవడం రాజకీయ ప్రత్యర్థులకు అంది వచ్చిన అస్త్రంగా మారుతోంది. సొంత చెల్లెలుని ఆదరించి అభిమానించలేని నాయకుడు ప్రజలను ఏమి ఉద్ధరిస్తారు అని తెలంగాణాలో రేవంత్ రెడ్డి అంటున్నారు. ఏపీలో చంద్రబాబు మంత్రులు ఇతర నాయకులు అదే మాట అంటున్నారు. ఆ విధంగా విమర్శల జడివానలో అన్నలు చిక్కుకుంటే సొంతంగా రాజకీయ అస్తిత్వ పోరాటం చేస్తూ చెల్లెళ్ళు అలసిపోతున్నారు. మరి రాహుల్ ప్రియాంక సక్సెస్ స్టోరీ తెలుగు నాట వర్కౌట్ కావడం లేదా అన్నదే అందరికీ పెద్ద డౌట్.



## వైభవంగా మహా బిల్వార్చన

**మట్టెవాడ, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** శ్రావణమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని వరంగల్ స్టేషన్ రోడ్డులోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం(ఆకారపు వారి గుడి)లో వైభవంగా బిల్వార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హరహర మహాదేవ! శంభో శంకర.. ఓం నమః శివాయ...అంటూ నినాదాలు చేస్తూ పులకించిపోయారు. ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ ఆధ్వర్యంలో శ్రావణమాసం ఉదయం నుంచే స్వామివారికి పంచామృత అభిషేకాలు మధ్యాహ్న సమయంలో మహా బిల్వార్చన అనంతరం మహా నీరాజనం మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి.కిషన్ రావు, ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆకారపు హరీష్ కుమార్ - స్వాతి దంపతులు, భక్తులు మల్లికార్జున్, పద్మజ, వేణుమాధవ్, చంద్రశేఖర రావు, కవిత, సుచిత్, లిఖిత్ పాల్గొన్నారు.

## నాగేంద్ర స్వామికి పుట్టలో పాలు పోసి మొక్కులు



**మట్టెవాడ, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ):** నాగుల పంచమి సందర్భంగా సోమవారం నర్సంపేట రోడ్డులోని నాగేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ కనకదుర్గ దేవాలయం కమిటీ అధ్యక్షులు వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ పుట్టలో పాలు పోసి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ పురాతనమైన నాగేంద్ర స్వామి పుట్టలో మహిళా సోదరీమణులు పాలు పోసి మొక్కులు సమర్పించుకుంటున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న జువ్వి చెట్టు కింద ఉన్న పుట్టలో పాలు పోసి భక్తులు భక్తి శ్రద్ధలతో మొక్కులు సమర్పించుకుంటున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని నాగేంద్ర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పప్పు వేణు, కొప్పుల సరోజన, కొంక వెంకటేశ్వరరావు, జంగం ప్రభాకర్, గూడ శారద, శివశంకర్, అర్చకులు నాని శర్మ, వంశీ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించండి

### గత గ్రీవెన్స్ ఫిర్యాదుల స్థితి గతులను విభాగాల వారిగా సమీక్షించిన కమిసనర్



**మట్టెవాడ, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ):** గ్రీవెన్స్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా సమస్యల పరిష్కారానికి తగు సూచనలు చేశారు. అంతకు ముందు గత వారం గ్రీవెన్స్ లో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కార తీరును విభాగాల వారిగా అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్ లో ఉంచకూడదని ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల వివరాలు వివిధ విభాగాల వారిగా ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ 35, ఇంజినీరింగ్ 26, హెల్త్ అండ్ శానిటేషన్ 11, రెవెన్యూ 07, నీటి సరఫరా 07, హార్టికల్చర్ 01 కలిపి మొత్తం 95 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## "అక్షర శ్రీ" గౌరవ పురస్కారం అందుకున్న మంజుల

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలిగా మంజుల నియామకం



మట్టెవాడ, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) : విశ్వసాహితీ కళావేదిక జాతీయ సాహితీ సంస్థకు తెలంగాణ రాష్ట్ర లలిత కళల విభాగానికి అధ్యక్షురాలిగా తెలంగాణ రాష్ట్రం హనుమకొండ ప్రాంతానికి చెందిన అధ్యాపకురాలు, రచయిత్రి, కవయిత్రి, చిత్రకారిణి, సాంగటీస్ ఆర్ట్స్ అకాడమీ అధినేత అయిన డాక్టర్ సాగంటి మంజులని నియమిస్తున్నట్టు జాతీయ అధ్యక్షురాలు రమావతి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లి గూడెంలో ఆదివారం జరిగిన విశ్వ సాహితీ కళావేదిక ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో మంజుల తెలుగు సాహిత్య రంగానికి చేస్తున్న సేవలకు గాను మాస్ట్రో గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా "అక్షర శ్రీ " విశిష్ట గౌరవ పురస్కారంతో పాటు రాష్ట్ర అధ్యక్షురాలిగా నియామక పత్రాన్ని అందుకున్నారు. సాగంటి మంజుల కళలకు చేస్తున్న సేవలకు మరింత గుర్తింపునిస్తూ ఈ నియామకం జరిగిందని రమావతి మంజులను అభినందించారు..

## రజక వృత్తిదారులకు విద్యుత్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి



**గీసుకొండ, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** రజక వృత్తిదారులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి వృత్తిదారులకు ఊరట కల్పించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పథకానికి సంబంధించిన విద్యుత్ బకాయిలను సకాలంలో చెల్లించకపోవడంతో వృత్తిదారులపై వేల రూపాయల బిల్లులు పేరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# వందేమాతరాన్ని అవమానిస్తే సహించేది లేదు!

### దేశద్రోహ కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు... గంట రవికుమార్ - వరంగల్ చౌరస్తాలో బీజేవైఎం నిరసన..



**మట్టెవాడ, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ):** జాతీయ గేయం 'వందేమాతరం'ను అవమానించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వైఖరికి నిరసనగా సోమవారం వరంగల్ చౌరస్తా లో భారతీయ జనతా యువ మోర్చా వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ అగ్రనేతల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ జాతీయ గేయం 'వందేమాతరం' పూర్తి ఆలాపన సాగుతున్న సమయంలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలు అసౌకర్యంగా ఫీలయ్యారని, గేయాన్ని మధ్యలోనే నిలిపి వేయాలంటూ నిర్వాహకులకు చేతులతో సైగలు చేయడం సిగ్గుచేటన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో కోట్ల మందికి స్ఫూర్తినిచ్చిన వందేమాతర గేయాన్ని అవమానించడం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందని ధ్వజమెత్తారు. దేశభక్తి, జాతీయ భావాలపై కాంగ్రెస్ నాయకులకు ఉన్న నిర్లక్ష్యానికి ఈ ఘటనే నిదర్శనమన్నారు. సోనియా, రాహుల్, ఖర్గేలు తక్షణమే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని గంట డిమాండ్ చేశారు. బీజేవైఎం నాయకులు, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ఈ దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే అంటూ నినాదాలు చేశారు. దేశ గౌరవాన్ని, జాతీయ చిహ్నాలను కించపరిచేలా వ్యవహరిస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తామని గంట రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల శ్రవణ్, బీజేవైఎం నాయకులు ఆడెపు రవిరాం, సమ్మెట శ్రీనాథ్, అంకిత్ గౌడ్, మున్నా, అభి, మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, ఎరుకల రఘునారెడ్డి, పొట్టి శ్రీనివాస్ గుప్తా, నోముల రతన్, వెంకట్ రావు, అంకాల జనార్ధన్, వంచనగిరి రాజకుమార్, బండి సుజాత, స్వర్ణజ, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

### ప్రజావాణి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



**గోవిందరావుపేట, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల స్థాయిలో సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రజలు వారి వారి సమస్యలతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సమస్యలపై విజ్ఞాపన పత్రం అందజేసేవారని మంత్రి అన్నారు, ప్రజా విజ్ఞప్తుల దినం రోజున జిల్లా కేంద్రానికి వెళ్లకుండా స్థానిక మండల కేంద్రంలోని విజ్ఞప్తులు స్వీకరించడానికి విజ్ఞప్తుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు, ప్రతి సోమవారం ప్రజా విజ్ఞప్తులు ఎంపీడీవోకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు విధిగా హాజరై వారి వారి శాఖలకు సంబంధించిన విజ్ఞాపన పత్రాలనుపరిశీలించి పరిష్కరించేందుకు చర్యలుగా గైకొనాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిలువేరు వరుణ్ కుమార్, తాసిల్దార్ నెల్లుట్లసృజన్ కుమార్, వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ కళ్యాణి, మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్, పలువురు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో తొలి ప్రజావాణి

### ప్రజావాణిలో 6 ఫిర్యాదులు : ఎంపీడీవో లెక్కల అరుంధతి



**దుగ్గొండి, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** దుగ్గొండి మండలం కేంద్రంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని దుగ్గొండి ఎంపీడీవో,ప్రజావాణి నోడల్ ఆఫీసర్ డాక్టర్ లెక్కల అరుంధతి సంబంధిత అధికారులను ఆదేశించారు. దుగ్గొండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నోడల్ అధికారి,ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి ఆధ్వర్యంలో మండల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 3, పంచాయతీరాజ్ శాఖకు 1, ఆర్‌డబ్ల్యూఎస్‌కు 1, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ శాఖకు సంబంధించి 1 దరఖాస్తు ఉన్నట్లు మండల అభివృద్ధి అధికారి తెలిపారు .ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగం మరింత చేరువవుతుందని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ఎంపీవో చంద్రమోహన్ స్వామి, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,వైద్యాధికారి డాక్టర్ కిరణ్ రాజ్,ఏవో శ్యామ్ పాటు వివిధ 22 శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేయొద్దు



**కేసముద్రం ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.కేసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మండల, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రావుల వినయ్ రెడ్డి, పాయిరాల శరత్ యాదవ్, బెరువాడ సర్పంచి ఈసం లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ నాయకులు పోలు వెంకన్న, కొమ్ము రాహుల్, మేకల సురేష్, బానోత్ దేవేందర్, లక్ష్మీనారాయణ, యాకమల్లుతో పాటు పలువురు సర్పంచులు, నాయకులు, పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకై భూమి పూజ

**నర్సంపేట, ఆగస్టు 17(పీపుల్స్ డైరీ) :** నర్సంపేట మండలంలోని చంద్రయ్య పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం సోమవారం భూమి పూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ అజ్మీర వస్త్రం, ఉపసర్పంచ్ భాషబోయిన శ్రీను పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు ప్రజలు హక్కులు సాధించుకుంటున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం పార్టీలు, కుల మతాలకతీతంగా కృషి చేయాలని కోరారు.

### విగ్రహ ఏర్పాటుకు రూ.5 వేలు విరాళం

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అదే గ్రామపంచాయతీ పరిధి బుచ్చినాయకతండాకు చెందిన అజ్మీర సూరయ్య 5000 రూపాయల నగదును విరాళంగా అంబేద్కర్ విగ్రహ కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ భాష పైన మౌనిక రాజు,బరిగెల స్వప్న కుమారస్వామి,జాటోతు రాజేంద్రప్రసాద్, మాజీ రిటైర్డ్ డిప్యూటీ తాసిల్దార్ సముద్రాల కుమారస్వామి, మాజీ సర్పంచ్ లు భాష బోయిన సాంబ-రవి,దరువుల ఐలమ్మ సాంబయ్య, పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కందుల శ్రీనివాస్ గౌడ్,అవార్డు గ్రహీత జర్నలిస్టు ఉప్పుల కోటి, అయ్యగారు చీర్లాంచ సూర్యనారాయణ,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బరిగేల నవీన్, బరిగేల సుధాకర్, బరిగేల కుమారస్వామి,దర్గుల సాంబయ్య, కొడపాక బిక్షపతి,కొడపాక మొగిలి,బరిగేల ప్రభాకర్, బరిగేల కుమార్,బరిగేల చింటు, కుక్కముడి వాసు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ నూతన ఎన్నిక

### అధ్యక్షుడిగా జేరిపోతుల బాబు ఏకగ్రీవం



**దుగ్గొండి, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా జేరిపోతుల బాబు, ఉపాధ్యక్షులుగా గొర్కటి నాగరాజు చిన్న, తాటికాయల సందీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపడంతో జేరిపోతుల బాబును అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు జేరిపోతుల బాబు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్ కు కమిటీ సభ్యులకు, నాయకులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కమిటీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడిని గ్రామ నాయకులు, కమిటీ సభ్యులు గ్రామస్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ నిధులు విడుదల చేయాలి



**నూగురు వెంకటాపురం, సెప్టెంబర్ 17(పీపుల్స్ డైరీ) :** పేదల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల నిధులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వెంకటాపురం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందించి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పథకాల నిధుల విడుదలకు సంబంధించి ప్రభుత్వం హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయడంలో జాప్యం చేస్తోందని ఆరోపించారు. ఆర్థిక సాయం కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అనేక మంది లబ్ధిదారులు నిధుల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. పెళ్లిళ్లు నిశ్చయమైన కుటుంబాలకు సకాలంలో ఆర్థిక సాయం అందకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయడంతో పాటు, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడిని ఖండిస్తున్నాం

### మండల అధ్యక్షులు ఐలయ్య



**చిట్యాల, ఆగస్టు 17(పీపుల్స్ డైరీ) :** ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో చిట్యాల మండల కేంద్రంలోని ఆర్‌బీ న్యూస్ విలేఖరి రవితేజపై నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఇంట్లోకి చొరబడిన నిందితులు రవితేజను విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా గాయపరిచినట్లు సమాచారం. అనంతరం ఇంట్లో ఉన్న సామాగ్రిని ధ్వంసం చేసి భయాందోళనకు గురిచేసినట్లు తెలిపారు. దాడి ఘటన స్థానికంగా కలకలం రేపింది. విలేఖరి ఇంటిపైకి వచ్చి దాడి చేయడం ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంపై చిట్యాల మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల ఐలయ్య కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాడిని పూర్తిగా ఖండిస్తు న్నామని అన్నారు. జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చిట్యాల జర్నలి స్టులు డిమాండ్ చేశారు. బాధిత విలేఖరి ఫిర్యాదు మేరకు పోలీసు లు కేసు నమోదు చేసి దాడికి గల కారణాలు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను విచారించాల్సి ఉంది. జర్నలిస్టులపై దాడులను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## నేత్రపర్వంగా నందీశ్వరుని వార్షికోత్సవం

### కోటగుళ్లలో భక్తుల పూజలు



**గణపురం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్లలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా తొలి సోమవారం నందీశ్వరుని 3వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దూడపాక శోభ శంకర్ దంపతులు అభిషేకంలో పాల్గొన్నారు. స్వామివారిని పట్టు వస్త్రాలతో అలంకరించారు. శ్రావణ సోమవారం, నాగుల పంచమి కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు నాగరాజు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆలయాల నిర్మాణానికి భూమిపూజ



**గణపురం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో మండల కేంద్రంలో ఆరు ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం, గణప సముద్రం ఆనకట్టపై శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు దుర్వాస వేణుగోపాల చార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భూమిపూజ చేపట్టారు. ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారు దుగ్యాల దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శివశంకర్ గౌడ్, దుగ్యాల నారాయణరావు, గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులు మార్క మొగిలి, నాయకులు ఆరెల్లి కుమార్ గౌడ్, గుర్రం సదానందం గౌడ్, అరెల్లి రాజు మార్క కుమార్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం ఇంచార్జ్ ఎంపీడీవోగా శ్రీకాంత్



**గణపురం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండల ఇన్చార్జి ఎంపీడీవోగా సోమవారం శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు, ప్రస్తుతం ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎల్ భాస్కర్ సెలవులపై వెళ్లగా చిట్యాల ఎంపీఓ, గణపురం ఇన్చార్జి ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌కు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను కార్యాలయ అధికారులు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# పత్తిపాక పెద్దగుట్ట క్రషర్ ఏర్పాటు జరగకుండా చూడండి

### ప్రజావాణిలలో ఫిర్యాదు

**శాయంపేట, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** శాయంపేట మండలంలోని పత్తిపాక శివారులో పెద్దగుట్టకు నూతనంగా ఏర్పడే స్టోన్ క్రషర్ ఏర్పాటు జరగకుండా చూడాలని గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పత్తిపాక పాలకవర్గం, ప్రజలు మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ప్రతిపాక శివారులో శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ ఏర్పాటు చేయడం జరిగిందని దానివల్ల అనేక రకాల పర్యావరణ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, పంట పొలాలు చెడిపోవడం, భూగర్భ జలాలు అడుగంటి పోవడం, జీవరాశులు అంతరించిపోవడం జరిగిందని దీనివల్ల మానవ సమూహానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఇప్పుడు నూతనంగా అదే రీతిలో గ్రామానికి అతి సమీపంలో పెద్ద గుట్టకు



నూతనంగా మరొక క్రషర్ ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నారని దానికి ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా చర్య తీసుకోవాలని అధికారులను కోరారు.పత్తిపాక గ్రామం పచ్చని పంటలతో, చెట్లు చేమలతో, వాగు వంకలతో సస్యశ్యామలంగా ఉండేదని, ఈ స్టోన్ క్రషర్లను ఏర్పాటు చేసి గ్రామాన్ని వల్లకాడులా తయారు చేస్తున్నారని అధికారులతో వాపోయారు. ఈ విషయంపై గ్రామ పాలకవర్గం దీనికి సంబంధిత అధికారులు అందరికీ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గత రెండు రోజుల నుండి వివిధ దినపత్రికలలో పెద్దగుట్టకు నూతన క్రషర్ కోసం భూమి సర్వే అనే శీర్షికతో వార్తలు వచ్చాయని, దీనిపట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. నూతన క్రషర్ ఏర్పాటు జరగకుండా చర్యలు తీసుకొని పత్తిపాక గ్రామాన్ని రక్షించాలని కోరారు.లేనియెడల పత్తిపాక గ్రామ ప్రజలను ఏకం చేసుకుని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తుదుం రాజు, వార్డు మెంబర్లు నాలికే వీర ప్రతాప్, గద్దమీది హారతి కరుణాకర్, గజ్జి రమేష్ ,బిఎస్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, ఏబిఎస్ఎఫ్ నాయకులు బొల్లెపెల్లి ప్రసాద్ లు పాల్గొన్నారు.

## నిందితులపై అట్రాసిటీ మర్డర్ కేసు నమోదు చేయాలి



**చిట్యాల, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల ఆర్‌బీ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి పుల్ల రవితేజ పై దాడి చేసిన నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పుల్ల అశోక్ లు మాట్లాడుతూ చింతకుంట రామయ్య పల్లి రైతుకు జరిగిన అన్యాయంపై ఎలక్ట్రానిక్ మీడియాలో వార్త కవర్ చేశాడని ఆర్‌బి న్యూస్ విలేఖరి పై ఆదివారం రాత్రి ఇంట్లో చొరబడి దాడి చేసిన నిందితులను పోలీస్ అధికారులు గుర్తించి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంపై అగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత గురుకుంట్ల కిరణ్ మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ పర్లపల్లి వంశీ డీఎస్పీ మండల నాయకులు నేరెళ్ల రమేష్ చిలుముల కృష్ణ బోడ్డు పాల్ చరణ్ చిలుముల చేరాలు ఏవైఎస్ నాయ కులు పుల్ల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

### సంఘీభావం ప్రకటించిన గణపురం గీత కార్మికులు

**గణపురం,ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** గీత కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కొరకు నిర్వహిస్తున్న అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ను విజయవంతం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి.రమణ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రానికి చేరుకున్న చైతన్య యాత్రకు



స్థానిక గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికుల సమ స్యల పరిష్కారమే లక్ష్యంగా ఆగస్టు 2న మానుకోట నుండి ప్రారంభమైన రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర అన్ని జిల్లాల మీదుగా సాగుతూ మంగళవారం మల్కాజ్‌గిరికి చేరుకుంటుందని తెలిపారు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద ముగింపు సభ ఉంటుందని గౌడ సోదరులతో పాటు బహుజన కులస్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రమణ కోరారు.

### ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలైన అర్హులైన గీతా కార్మికులకు పెన్షన్ రూ 4వేలకు పెంపు,ప్రమాద బీమా రూ10 లక్షలకు పెంపు,50 ఏళ్లు పైబడిన గీత కార్మికులందరికీ పెన్షన్ మంజూరు,తాటి/ఈత వనాల పెంపకానికి భూమి కేటాయింపు, బడ్జెట్ నిధుల విడుదల,పెండింగ్ ఎక్స్‌గ్రేషియా రూ20 కోట్లు వెంటనే చెల్లించడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్, గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులు మార్క మొగిలి, నాయకులు ఆరెల్లి కుమార్ గౌడ్, గుర్రం సదానందం గౌడ్, అరెల్లి రాజు మార్క కుమార్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలి

### అంబాల చంద్రమౌళి మాదిగ

**చిట్యాల,ఆగస్టు17 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల ఆర్ బి న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజ పై ఆదివారం రాత్రి దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మరియు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దాడిలో గాయపడ్డ రవితేజను సోమవారం ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి నాయకులు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత విలేకరిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలన్నారు. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా



రాస్తారోకో నిర్వహిస్తామని చంద్రమౌళి మాదిగ అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దోర్నాల రాజేందర్ మాదిగ నేరుపటి అశోక్ మాదిగ మంద తిరుపతి మాదిగ మండల నాయకులు సిరిపంగా చంటి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 12 దరఖాస్తుల స్వీకరణ




**చిట్యాల, ఆగస్టు17 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం చిట్యాల నందు సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి నోడల్ అధికారి ఎంపీడీవో టి జయశ్రీ తాసిల్దార్ వసంతరావు మండల అధికారులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి 12 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణిలో అర్జీలు ఇచ్చిన దరఖాస్తుదారులు మాట్లాడుతూ తాము ఇచ్చిన అర్జీలపై పెండింగ్ లేకుండా సత్వరమే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి దరఖాస్తుల పై సమీక్షలు నిర్వహించి బాధితుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### భారీగా ఆస్తి నష్టం.. ప్రాణాలతో బయటపడ్డ కుటుంబ సభ్యులు

**గణపురం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇల్లు దగ్ధమైన ఘటన గణపురం మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బానాల (కమ్మరి) రవి ఇంట్లో రాత్రి 8 గంటల సమయంలో ఫ్రిడ్జ్ వద్ద అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. క్షణాల్లోనే మంటలు ఇంటి మొత్తం



వ్యాపించాయి. మంటల తీవ్రతను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఇంటి నుంచి బయటకు పరుగులు తీయడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే అగ్నిప్రమాదంలో ఇంట్లోని బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు, బీరువా, ఫ్రిడ్జ్, ఫర్నిచర్‌తో పాటు విలువైన గృహోపకరణాలన్నీ పూర్తిగా కాలిపోయాయి. దీంతో బాధిత కుటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయింది. అగ్నిప్రమాదంతో సర్వం కోల్పోయామని బాధిత కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

## విద్యుత్ సౌధా మహా ధర్నాను విజయవంతం చేయండి

### గోడ పత్రికను ఆవిష్కరించిన కేటీపీపీ జేఏసి నాయకులు



**గణపురం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** హైదరాబాద్ లోని విద్యుత్ సౌదా ముందు బుధవారం జరగనున్న విద్యుత్ ఉద్యోగుల మహా ధర్నాను విజయవంతం చేయాలని కేటీపీపీ జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. జెన్కో ఆధ్వర్యంలోని వైటీపీఎస్‌లో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్,యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ విభాగాలను రూ 255 కోట్ల వ్యయంతో మూడు సంవత్సరాల పాటు ప్రైవేటీకరణకు అప్పగించే దిశగా టెండర్ ప్రక్రియ చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ టీజీపిఈ జెఏసి సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు సోమవారం 45వ రోజు కూడా మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రధాన ద్వారం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు, కార్మికులు ప్లే కార్డులతో నిరసన, ఆందోళన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది కేవలం ఒక ప్లాంట్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని,రాబోయే రోజుల్లో విద్యుత్ రంగంలో మరిన్ని విభాగాలను అవుట్‌సోర్సింగ్ లేదా ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరిచే ప్రయత్నాలకు ఇది నాంది కావచ్చని హెచ్చరించారు. అనంతరం గూడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీపీఈఏ, టీఎస్ ఈఏఈఏ, 1104 యూనియన్, 327 యూనియన్, 1535 యూనియన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసిల అసోసియేషన్, డిప్లమా అసోసియేషన్‌ల కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

### ఇంచార్జ్ ఎంపిడివో జీ. శ్రీకాంత్



**గణపురం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఇన్‌చార్జి ఎంపీడీవో జి.శ్రీకాంత్ తెలిపారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం మూడు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా కలెక్టర్ కార్యాలయానికి పంపించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీకాంత్ పేర్కొన్నారు.

# నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



**మొగుళ్ళపల్లి, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించి. గ్రామ ప్రజలతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. నాగదేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సాగు చేసిన పంటలు బాగా పండాలని, ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.అలాగే గ్రామాల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రజలందరూ ఆనందంగా జీవించాలని కోరుతూ. నాగదేవుని కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ దేవాలయానికి 10 లక్షల రూపాయల నిధుల కేటాయించమన్నారు. అనంతరం ములకలపల్లి గ్రామంలో నాగ దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, బండి సుదర్శన్, తక్కల్లపల్లి రాజు, నీల రాజు, క్యాతరాజు రమేష్, చాట్ల విజయ రవీందర్, క్యాతరాజు కవిత లింగమూర్తి ఎలేటి శివారెడ్డి, దండే వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటరు జాబితా విడుదల..

## ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం

**క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సెప్టెంబర్ 16 వరకు అవకాశం : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం జిల్లాలో 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల**

**1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు**



**ఖమ్మం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశామని, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు ఏమైనా ఉంటే సెప్టెంబర్ 16 లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితా, గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందన్నారు. ఇందులో 5,24,894 మంది పురుష, 5,60,973 మంది మహిళా, 60 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో 1,33,004 మంది అంటే 12.24 శాతం ఓటర్లను అనామలీస్ గుర్తించగా, 43,131 మంది అంటే 3.97 శాతం ఓటర్లకు మ్యాపింగ్ కానట్లు గుర్తించినట్లు మొత్తం 1,76,135 మంది ఓటర్లకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

### నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలి

నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాలి. ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేనట్లయితే బూత్ స్థాయి అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా ఎన్నికల నమోదు అధికారిని సంప్రదించాలని సూచించారు.

### అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చు

ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2026 అక్టోబరు 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఏ శాసనసభ నియోజక వర్గంలోనూ ఓటరుగా నమోదు కాకపోతే ఫారమ్-6 ద్వారా తాజా ఫొటో, వయస్సు ధృవీకరణ పత్రం, డిక్లరేషన్ తదితరాలను జతచేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. చనిపోయిన లేదా డూప్లికేట్ ఓటర్లపై అభ్యంతరాలు తెలియజేయడానికి ఫారమ్-7, మొబైల్ నంబర్ నవీకరణ, చిరునామా మార్పు, ఓటరు గుర్తింపు కార్డులో వివరాల సవరణలకు ఫారమ్-8 వినియోగించుకోవచ్చని వివరించారు.

### అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించుకునేలా సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధులు బి.వేణు గోపాల్, సతీష్ బాబు, ఎం.రమేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఎం డి.తిరుపతి రావు, కె.ప్రకాశం, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, సిహెచ్ నవీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఏ.గోపాల రావు, జి.సూర్య నారాయణ, బిఎస్పీ వేల్పుల రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందుతులకు రెండు ఏండ్ల జైలు శిక్ష

**ప్రాసిక్యూషన్‌కు సహకరించిన అధికారులను అభినంధించిన పోలీస్ కమిషనర్**

ఖమ్మం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) : గంజాయి కేసులో ఇద్దరు నిందుతులకు ఒక్కొక్కరికి రెండు ఏండ్ల జైలు శిక్ష..10 వేల రూపాయలు జరిమానా విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డా.పుల్లాభట్ల పొగడ కృష్ణ అర్జున్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2024 ఫిబ్రవరి 24 ఖమ్మం వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన దుగ్గిరాల సూర్య నారాయణ అనే వ్యక్తిని తనిఖీ చేయగా రెండు కేజీల గంజాయిని గుర్తించారు. నిందుతుడిని అదుపులో తీసుకునే విచారించగా అక్రమార్జన కోసం మరో మిత్రుడైన గంటేల నరేష్ అనే వ్యక్తి తో కలసి ఒరిస్సా నుండి 5 కేజీల గంజాయి తీసుకొచ్చి చేరో 2.5 కేజీల గంజాయి తీసుకోని ఖమ్మం నగరం అధిక ధరలకు గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణ వెల్లడించారు. నిందితుల నుండి నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందుతులపై ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎన్డిపిఎస్, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడిపై మోపిన అభియోగం రుజువు కావటంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.

**నిందితులు :**

ఏ-1 దుగ్గిరాల సూర్య నారాయణ వయస్సు 33 సం,, ఆటో డ్రైవర్, చెరువు బజార్, ఖమ్మం, ఏ-2 గంటేల నరేష్ 32 సం,, మాల, పెయింటింగ్ వర్క్ ఎన్ఎస్టి రోడ్, ఖమ్మం అర్బన్ మండలం. ఖమ్మం ప్రాసిక్యూషన్ కు సహకరించిన అప్పటి విచారణ అధికారులు ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ కరుణా కర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జె.శరత్ కుమార్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ, కోర్టు లైజనింగ్ కె.శ్రీ కాంత్ (ఎస్ఐ) హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్‌ను పోలీసు పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అభినందించారు.

## చదువుతోనే మంచి భవిష్యత్ : ఎమ్మెల్యే



**ఏన్కూరు, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని సమాజ ప్రగతి చెందుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మండల స్థాయిలో అమలు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఏన్కూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజల నుంచి వినతిపత్రాలు అందాయి. కొత్త మేడేపల్లివాసులు తమ పిల్లలతో కలిసి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామంలో పాఠశాల భవనం ఏర్పాటు చేయాలని ,సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ,కొత్త మేడేపల్లిలో కంటైనర్ పాఠశాల ఏర్పాటు ,కంటైనర్ అంగన్వాడి కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు సోలార్ సిస్టం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గిరిజన చిన్నారులతో ఎమ్మెల్యే ముచ్చటించారు. మంచిగా చదువు కొని భావి భారత పౌరులుగా ఎదగాలని చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఏన్కూరు కు సీతారామ ప్రాజెక్టు ద్వారా వస్తున్న గోదావరి జలాలను పరిశీలించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి పల్లి భాగ్యశ్రీ, తహసీల్దార్ సిహెచ్ శేషగిరిరావు ,ఏఎంసి చైర్మన్ లచ్చిరాం నాయక్ ,ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ ,ఎస్సై ఎన్ సంధ్య ,స్వర్ణ నరేందర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో వైభవంగా స్వామివారి విగ్రహాల ఊరేగింపు




**ఏన్కూరు, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలం నాచారం శ్రీ శ్రీ శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయం కు విగ్రహ ప్రతిష్ట కోసం తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురం నుంచి తీసుకొస్తున్న స్వామి, అమ్మవారి ఏకశిలా విగ్రహాల వాహనం ఏన్కూరు చేరుకోగానే భారీ సంఖ్యలో భక్తులు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు .వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఆలయ అభివృద్ధి ప్రదాత మొగిలి శ్రీనివాసరెడ్డి కోలాట నృత్యాలు చేశారు .ఏన్కూరు, రేపల్లెవాడ మీదుగా నాచారం దేవాలయం వరకు స్వామి అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అని, కోరిన కోర్కెలు తీర్చే మహిమా న్వితుడని అన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమం చేపట్టిన ఆలయ అభివృద్ధి ప్రదాత మొగిలి శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం నాచారం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ‘పొంగులేటి’ అభయం.. నిరుద్యోగులకు ‘రైట్ ఛాయిస్’!

**ఖమ్మం, కొత్తగూడెంలో ఎస్ఐ, కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ - పోస్టర్‌ను ఆవిష్కరించిన తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** పోలీస్ కొలువు సాధించి ఖాకీ డ్రెస్‌లో చూడాలనే పేద తల్లిదండ్రుల కలలకు, నిరుద్యోగ యువత పట్టుదలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉచిత కోచింగ్ కొండంత అండగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్లు వెలువడిన నేపథ్యంలో.. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని అభ్యర్థుల కోసం ఖమ్మం, కొత్తగూడెం పట్టణాల్లో ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు.

### లక్ష్యమే ప్రామాణికంగా.. అగ్రశ్రేణి శిక్షణ...

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 2016లోనే పొంగులేటి ఉచిత కోచింగ్ ద్వారా



వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించి నిలదొక్కుకున్నా రని గుర్తుచేశారు. ఈసారి హైదరాబాద్‌కు చెందిన అత్యు త్తమ ఫ్యాకల్టీలతో నాణ్యమైన బోధన అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ప్రతిరోజూ మాక్ టెస్టులు, ఉచి తంగా ప్రింటెడ్ స్టడీ మెటీరియల్, వారానికోసారి గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తూ ఫలితమే లక్ష్యంగా తరగతులు నడుస్తాయన్నారు.

### ఒకే బ్యాచ్‌లో 344 ఉద్యోగాల రికార్డు

రాష్ట్రంలో పోటీ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉన్న ‘రైట్ ఛాయిస్ అకాడమీ’ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ నేతృత్వంలో ఈ పొంగులేటి ఉచిత శిక్షణ సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. గతంలో 2016లో పొంగులేటి-రైట్ ఛాయిస్ కలయికలో ఇచ్చిన శిక్షణ ద్వారా ఒకే బ్యాచ్ నుంచి ఏకంగా 326 మంది కానిస్టేబు ళ్లు, 18 మంది ఎస్ఐలు ఎంపికై చరిత్ర సృష్టించారని కిరణ్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కోసూరి శ్రీను, కొప్పుల అశోక్, బజ్జూరి వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, వెన్నుపూసల సీతారాములు, బానోత్ కిశోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నపు చారే సాయంత్రం వడ్డిస్తారా?..

**విద్యార్థుల భోజనంలో నిర్లక్ష్యం.. వార్డెన్‌కు ఎంపీ రఘురాం రెడ్డి హెచ్చరిక!**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని గిరిజన బాలకల రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టల్ భవన సముదాయాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కూడా పాల్గొని విద్యార్థుల వసతి, భోజన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నేరుగా వంటశాల వద్దకు వెళ్లి, అప్పటికే వండి ఉన్న అన్నం, చిక్కుడు కాయ కూర, చారును స్వయంగా పరిశీలించారు. అయితే, మెనూ ప్రకారం సాయంత్రం వేళ సాంబారు, కోడిగుడ్లు అందించాల్సి ఉండగా.. మధ్యాహ్నం వండిన చారునే సాయంత్రం కూడా పిల్లలకు వడ్డిస్తుండడాన్ని వారు గుర్తించారు. దీనిపై ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనంతరం స్టాక్ రూమ్‌ను పరిశీలించగా.. కూరగాయలు, పండ్లు అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ చేసి ఉండడం వారి దృష్టికి వచ్చింది. బాధ్యురాలైన వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడవద్దని, పిల్లలను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతమైతే సహించేది లేదని, అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

## ఆగస్టు 15నాటి ఘటనపై విచారణ చేపట్టాలి



**కరకగూడెం, ఆగష్టు 17 (పీపుల్స్ డైరీ) :** ఆగస్టు 15న నవోదయ పాఠశాలలో జెండా ఆవిష్కరణ ఘటనపై ఉన్న తాత ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాదాసు అఖిల్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాలయాలలో ఆగస్టు 15 సందర్భంగా ఆ పాఠశాల యొక్క ప్రిన్సిపల్ జెండా ఆవిష్కరణ చేయాల్సి ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను పిలిచి జెండా ఆవిష్కరణ చేయించడం వెనక ఉన్న ఆంతర్యం ఏంటని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అది ప్రభుత్వ అధికారిక కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం తేల్చాలని అది నవోదయ విద్యాలయమా కాంగ్రెస్ పార్టీ కార్యాలయమా సమాధానం చెప్పాలని వారి డిమాండ్ చేశారు దీనిపై ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టి ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి : పగడాల సతీష్ రెడ్డి



**పినపాక, ఆగష్టు 17(పీపుల్స్ డైరీ) :** పేద మధ్యతరగతి కుటుంబాలలోని ఆడబిడ్డల కళ్యాణం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని మండల బి ఆర్ ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్ నందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ఉద్దేశపూర్వకంగా ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. పేద ,నిరుపేద , మధ్యతరగతి కుటుంబాల లోని ఆడబిడ్డల పెళ్లిళ్లు కుటుంబ సభ్యులకు భారం కాకూడదని సదుద్దేశంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 లో ఈ బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టి పగడ్బందీగా అమలు చేశారని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి తో పాటు ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, బంగారం సంగతి దేవుడెరుగు ఉన్న పథకాన్ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల నిలిపివేతపై నిరసన జ్వాల

**చెన్నూరులో బీఆర్ఎస్ భారీ ధర్నా**



**చెన్నూరు, ఆగస్టు 17(పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో తెలంగాణ రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) శ్రేణులు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పిలుపు మేరకు చెన్నూరులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి సమూహంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే విధించడానికి కాంగ్రెస్ సర్కార్ బాధ్యతారాహిత్యమే ప్రధాన కారణమని నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు. శాంతియుతంగా జరుగుతున్న ధర్నాను అడ్డుకునేందుకు స్థానిక పోలీసులు ప్రయత్నించినప్పటికీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆంక్షలను ధిక్కరించి నిరసనను ముందుకు తీసుకెళ్లాయి. న్యాయపరమైన అడ్డంకులను వెంటనే తొలగించి, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందేలా పథకాలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నేతలు, మహిళా విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 17 (పీపుల్స్ డైరీ) :** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన చౌడవరపు దుర్గమ్మ తన కుమారుడు తనను అనేక బాధలు పెడుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com